
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 18, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## భావిభారత దార్శనికుడు సీఎం కేసీఆర్




రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 2లో..

## మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలు

# ముస్తాబు

2 లో..



### శివుడు లింగాకారంగా ఉద్భవించిన రోజు
### అభిషేకాలు, జాగరణ, ఉపవాస దీక్షలకు ప్రాధాన్యత

మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలను ముస్తాబు చేశారు. శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. శైవ క్షేత్రాలన్ని శివనామస్మరణతో మారుమోగనున్నాయి. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో బహుళ చతుర్ధశి రోజు పర్వదినాన్ని జరుపుకుంటారు. శివారాధన లింగరూపంలో చేస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని భక్తుల నమ్మకం. ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అభిషేకాల్లో పాల్గొంటారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భజనలతో శివనామంతో మారుమోగుతుంది. లింగాష్టకం, శివపంచాక్షరి జపిస్తారు. శివుడు అభిషేక ప్రియుడు కావడంతో రుద్రాభిషేకాలు కూడా చేస్తారు. రోజంతా పరమేశ్వరుడిని ప్రార్థించి రాత్రి జాగారం చేస్తారు. శివుడు తాండవం చేసిన రోజుగా చెబుతారు.

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

శివపురాణం ప్రకారం మహా శివరాత్రి రోజు శివుడు లింగాకారంగా ఉద్భవించాడని పేర్కొన్నారు. 12 శివరాత్రుల్లో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదని భావిస్తారు. ఉపవాస దీక్షలు ఆచరించి జాగరణం చేస్తారు. శైవ క్షేత్రాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని కన్నులవిందుగా తిలకిస్తారు. విదేశాల్లో సైతం ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

## కేసీఆర్ మాటలకు

# మోసపోవద్దు



2 లో..

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త : కేసీఆర్ నీ గడిని కూలగొట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. హాత్‌సే హాత్ జోడో యాత్ర శుక్రవారం యాత్ర స్టేషన్‌ఘన్‌పూర్ మండలం లోని పాముసూరు గ్రామం చేరుకుంది. అక్కడినుంచి డివిజన్‌కేంద్రంలోని శివాజి విగ్రహం వద్ద జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో

- తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియమ్మ
- రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబం
- గ్యాస్ సిలిండర్ ధరలుపెంచిన బీజేపీ
- టీపీసీపీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

## రైతును రాజుగా చేయడమే లక్ష్యం



2లో..

### నెల్లికుదురుకు చేరిన షర్మిల పాదయాత్ర

నెల్లికుదరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: రైతును రాజుగా చేయడమే వైఎస్సార్‌టిపి లక్ష్యం అని ఆపార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పాదయాత్రలో భాగంగా శుక్రవారం రామన్నగూడెం క్రాస్‌రోడ్, రామకృష్ణ క్రాస్‌రోడ్ మీదుగా నెల్లికుదురు మండలకేంద్రానికి చెరుకుంది. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఆమె మాట్లాడుతూ.. నేడు అడుగుపెట్టగానే ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు వైఎస్ షర్మిల సవాల్, నేను మానుకోటకు వచ్చేసరికి ఈ ఎమ్మెల్యే భయం పట్టుకుంది.

## వీడని

# వివాదం

వరంగల్ ప్రభాతవార్త ప్రతినిధి:

చెన్నారావుపేట మండలం అధికార పార్టీ ఎంపిపి బాదావత్ విజేందర్‌ను రోజు రోజుకు వివాదాలు వెంటాడుతున్నాయి. అధికార దుర్వినియోగానికి పాల్పడడమే కాక తన స్థాయిని దిగజారి విచ్చలవిడిగా భూకబ్జాలు, తగాదాలు, పంచాయతీలు, సెటిల్మెంట్‌లో పాల్గొంటూ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాడు.



2 లో..

## నకిలీ డ్రామా

- ఫేక్ ఆడియోలతో హల్‌చల్
- నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకుల డిమాండ్
- ఎంపిపిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి
- అంటిముట్టనట్లుగా అధికార పార్టీ నాయకులు

వరంగల్ ప్రభాతవార్తపతినిధి:

ఆది నుంచి నేటి వరకు చెన్నారావుపేట ఎంపిపి పలుమార్లు వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నారు. ఏకంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకొని విలేకరులపై చేసిన కల్పిత వాఖ్యలను మండల ప్రజలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. పత్రికలలో కథనాల పట్ల సంజాయిషి ఇచ్చుకోవాల్సిన ఎంపిపి వ్యక్తిగతంగా దూషణలకు శ్రీకారం చుట్టారు.

2 లో..

- పలు పోలీస్‌స్టేషన్‌లో ఎంపిపిపై కేసులు నమోదు
- భూవివాదాలలో తల దూర్చుతున్న ఎంపిపి
- ఎంపిపిపై రౌడీ షీట్ నమోదు చేయాలని టిజిఆర్‌పిఎస్ నాయకుల డిమాండ్
- ఎంపిపిపై చెన్నారావుపేట మండల ప్రజలు మండిపాటు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిదులతో రహస్య బేటి

## మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలు ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి..)

శివుని నక్షత్రం ఆరుద్ర. శివపురాణం ప్రకారం మహా శివరాత్రి రోజు శివుడు లింగాకారంగా ఉద్భవించాడని పేర్కొన్నారు. 12 శివరాత్రుల్లో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదని భావిస్తారు. ఉపవాస దీక్షలు ఆచరించి జాగరణం చేస్తారు. శైవ క్షేత్రాల్లో భకు _లు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని కన్నులవిందుగా తిలకిస్తారు. విదేశాల్లో సైతం ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. నేపాల్‌లోని పశుపతి ఆలయం, మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని ఆలయం, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం ఆలయాల్లో అదే విధం గా కర్ణాటక, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో శైవ క్షేత్రాలు శివనా మస్మరణతో మారుమోగనున్నాయి. భక్తుల తాకిడి కూడా తీవ్రంగా ఉంటుం ది. బ్రహ్మ, విష్ణు ఆదిగా గల దేవతలు శివుడిని దూపదీపాలతో పూజిం చారు. మెచ్చిన శివుడు అక్కడి వారితో ఈ తిధి శివరాత్రి పర్వదినంగా ప్రసిద్ధి చెందుతుందని, ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో లింగ రూపంగా అర్పిస్తారో వారికి మహా ఫలం కలుగుతుందని చెబుతాడు. తాను అగ్ని లింగరూపంగా ఆవిర్భవించిన ప్రదేశం అరుణాచలంగా ప్రసిద్ధి చెందుతుందని శివుడు పేర్కొంటాడు. పంచాక్షరి మంత్రం, మహా మృత్యుంజయ మంత్రం పటిస్తే మోక్షం కలుగుతుంది. ఎన్నో పేర్లతో శివు డిని పిలుస్తారు. భక్తులను తొందరగా కరుణించి వారిని ఆదుకునే దైవంగా శివుడు ప్రసిద్ధి చెందడంతో భోళా శంకరుడిగా పిలుస్తారు. అమృతం కోసం దేవతలు, రాక్షసులు క్షీరసాగర మధనం చేశారు. అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలాన్ని వదిలేసి ముల్లోకాలను దహించేసే ప్రమాదం ఉండడంతో శివుడిని ప్రార్ధించడంతో లోక రక్షణకై శివుడే హాలా హలాన్ని గొంతులో ఉంచుకుంటాడు. దీంతో శివుడి కంఠం నీలిరంగులోకి మారింది. అందుకే నీలకంఠుడిగా పేరొందాడు శివుడు. కంఠంలోని తాపాన్ని తగ్గించుకునేందుకు గంగను సైతం నెత్తిన పెట్టుకున్నాడు. హాలా హల తాపం ఇబ్బంది పెడుతుండడంతో భక్తులు నిత్యం శివలింగానికి అభి షేకాలు చేస్తూ మహా శివరాత్రి రోజు జాగరణ పాటిస్తారు. ఏడాది పొడవునా పూజలు చేయని వారు సైతం మహా శివరాత్రి రోజు శివుడిని ప్రార్థిస్తే శివ సన్నిధి పొందినట్లు శివపురాణాల్లో ఎన్నో కథలు ఉన్నాయి. అంతే కాకుండా మహా శివరాత్రి ప్రాధాన్యత గురించి శివ పురాణాల్లో పలు కథలు ఉన్నాయి. ఇప్పటికీ భక్తులు వాటిని పఠిస్తూ మహా శివరాత్రి ప్రాముఖ్యతను తెలుసుకుని కఠోర నియమాలు పాటిస్తూ పరమేశ్వరుడి కృపకు పాత్రులవుతున్నారు.

## వీడని వివాదం


అమ్మో ఎంపిపి

ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్రప ప్రభుత్వం చిన్న గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుంది. గ్రామంలో ............ వసతి, అంతర్గత రోడ్లు, వీధి దీపాల ఏర్పాటుకు నిధులు మంజూరి చేసింది. వీటిని ఆసరాగా చేసుకొని ప్రజల కోసం, ప్రజల చేత ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని మరిచి తమ సంక్షేమం కోసం అడ్డదారిలో ప్రయత్నిస్తున్నారు.



(మొదటి పేజీ తరువాయి..)

అధికారంలో ఉంటూ ప్రభుత్వ నిదులను వినియోగిస్తూ అభివృద్ధికి పాల్పడాల్సిన ఎంపిపి ప్రతీ ఒక్కరితో విమర్శ ఎదుర్కొంటున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి.

### గతంలో ఎక్సైజ్ కార్యాలయంలో హల్‌చల్

కాగా సదరు ఎంపిపి విజేందర్ గతంలో నర్సంపేట ఎక్సైజ్ కార్యాలయంలో హల్చల్ చేసినట్లు సంబందిత వీడియోలు వెలుగు చూస్తున్నాయి. తన అనుచర నాయకులతో ఎక్సైజ్ కార్యాలయంలో ఎంపిపి మహిళా ఉద్యోగులను సైతం కనీసం విలువ లేకుండా మాట్లాడిన తీరు విమర్శలకు తావిస్తుంది. మహిళా ఉద్యోగులను సైతం కించపరిచేలా మాట్లాడి వారి విధులకు ఆటంకం కలిగించారు. ఈ తదంగంపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళినట్లు తెలుస్తుంది.

### షర్మిల యాత్రలో పెట్రోల్ బాటిళ్ళతో హంగామా

కాగా వైఎస్సార్ తెలంగాణ పార్టీ అదినేత్రి షర్మిల చెన్నారావుపేట మండలంలో చేపట్టిన పాదయాత్రలో ఎంపిపి తన పరిది దాటి రసాభసా కొనసాగించారు. శాంతి యుతంగా నిరసన తెలపాల్సింది పోయి ఏకంగా ఎంపిపి పెట్రోల్ బాటిళ్ళతో హంగామా కొనసాగించారు. బాటిళ్ళను వారి వాహనాలపై విసిరి అగ్నికి ఆజ్యం పోసినట్లుగా కారకులయ్యారు. దీనిపై ఆ పార్టీ నాయకులు పిర్యాదు చేయగా ఎంపిపితో పాటు మరికొందరు పోలీసులు కేసు నమోదు చేశారు.

### ఎంపిపిపై ఎమ్మెల్యేకు ఎంపిటిసిల పిర్యాదు

కాగా ఇటీవల కాలంలో ఈ ఎంపిపి వ్యవహరస్తున్న తీరుపై తోటి ఎంపిటిసిలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పిర్యాదు చేసినట్లు సమాచారం. మండల పరిషత్ నిదులు ఎవరికి చెందకుండా ఒక్కడే వాడుకోవడమే కాక ఉపాది హామీ నిదుల మంజూరుకు అడ్డు తగులుతున్నారు. దీనిపై విసిగిపోయిన ఎంపిటిసిలతో పాటు వివిద గ్రామాల సర్పంచ్‌లు ఎమ్మెల్మేకు తమ గోడు వెల్లబోసుకున్నారు.

### ఎంపిపిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి-మాలోతు వెంకన్న

అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకుంటూ చిల్లరగా వ్యవహరిస్తున్న ఎంపిపి విజేందర్‌పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన పోరాట సమితి రాష్ట్ర అద్యక్షుడు మాలోతు వెంకన్న నాయక్ డిమాండ్ చేశారు. ఆశాలపల్లి వెంచర్ విక్రయాల్లో ఎంపిపి అనవసరంగా జోక్యం చేసుకోగా వారి మద్య జరిగిన ఆడియో సంభాషన వాట్సప్ గ్రూపుల్లో వైరల్ అవుతుంది. దీనిపై భాదితులు వెంకన్న తమ ఆవేదన వెల్లిబుచ్చారు. గౌరవంగా ఉంగాల్సిన ఎంపిపి రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో జ్యోక్యం చేసుకోవడమే కాక నానా బూతులు తిడుతున్నాడన్నాడు. అధికారంలో ఉన్న ఎంపిపి ఇలా రౌడీలాగా వ్యవహరిండం సిగ్గు చేటన్నారు. దీనిపై పోలీసులు స్పందించి తక్షణమే రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## భావిభారత దార్శనికుడు సీఎం కేసీఆర్

### రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సీఎం కేసీఆర్ నిరంతర ప్రగతి కాముక కర్షకుడని, భావిభారత దార్శనికుడు అని, కేసీఆర్‌ను ప్రజలు ప్రధానిగా చూడాలనకుంటున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్‌జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి కేక్ కట్‌చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరంతర ప్రగతి కాముక కర్షకుడని, భావిభారత దార్శనికుడు అని, కేసీఆర్‌ను ప్రజలు ప్రధానిగా చూడాలనకుంటున్నారని అన్నారు. పద్నాలుగేళ్లపాటు ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనతో తెలంగాణ అభివృద్ధిని దేశానికి చాటి ఆదర్శంగా నిలిపారన్నారు. సంకల్పించిన కళను సాకారం చేయడం, కష్టాలు ఎన్నైనా ఎదురించి గమ్యాన్ని ముద్దాడటం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేయడం, అనతి కాలంలోనే తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలుపడం సీఎం కేసీఆర్‌కే చెల్లిందన్నారు. అన్ని రంగాల్లో ఊహించని చారిత్రక గుణాత్మక మార్పులను సాధించారని, కేసీఆర్ సంకల్పం, చిత్తశుద్ధిమూలంగానే ఇది సాధ్యమైందన్నారు. అదే కేసీఆర్ నేడు బీఆర్ఎస్ ద్వారా దేశం మీద దృష్టిసారించారని, తెలంగాణ తరహా అభివృద్ధి మార్పును దేశం ఆహ్వానిస్తుందన్నారు. కేసీఆర్ వల్ల మాత్రమే దేశం ప్రగతిలో పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయడమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

శంకర్‌నాయక్ సైగ చెయి చూద్దాం ఎవడు వస్తాడో చూస్తా ఆడదిఅయితే మాట్లాడకూడదా ఎర్రబెల్లి నీకు దమ్ముంటే పబ్లిక్ ఫోరం పెట్టు. శంకర్‌నాయక్ భూజాలు తడుముకుంటున్నారు, నేను అడుగు పెట్టగానే భయం పట్టుకుంది. పాదయాత్రను అడ్డుకునేలా కార్యకర్తలను ఉసిగోల్పుతున్నారు. ఎలా పాదయాత్ర చేస్తారో చూస్తా అనే బెదిరించే దోరణిలోనే మాట్లాడుతున్నారు. ఒక్క సైగ చేస్తే కార్యకర్తలు మాపై దాడి చెయండి శంకర్‌నాయక్‌కి వైఎస్సార్‌టిపి బిడ్డ సవాల్ మీకు దమ్ముంటే దాడి చెయండని, మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది కాదు వైఎస్సార్‌బిడ్డ ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతున్నందుకు భయపడాలా మీరు చేసిన మోసాలు ఎత్తిచూపిస్తున్నందుకా భయపడాలా మీ నోరు తెరిస్తే అన్ని అబద్దాలు శంకర్‌నాయక్ సైగచేయి చూద్దాం ఎవడు వస్తాడో రండి..సైగ చేయి ఎవడు దాడి చేస్తాడో చూస్తా ఇక్కడ ఉన్నది వైఎస్సార్ రక్తం శంకర్‌నాయక్ నాయక్ ఒ కబ్జాకోరు. జనాల దగ్గర భూములను గుంజుకోవడమే తెలుసు. వైఎస్సార్ దిమ్మె ఎమ్మెల్యే ఇప్పటివరకు 8సార్లు కూల్చివేశాడట. పక్క నియోకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు అనేవాడు ఉన్నాడు ఆయన అక్రమాలు, భూ ఆక్రమణల గురించి మాట్లాడిన ఆడదానికి అయి ఉండి ఎలా మాట్లాడుతున్నావని అంటున్నాడు. ఆడదాన్ని అయితే మాట్లాడకూడదా.. ఆడదానికి గొంతు లేదా నిన్ను కన్నది ఆడది కాదా.. నీ భార్య ఆడది కాదా ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్ని అన్నారు. అవుతాపుర్ గ్రామంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆపడానికి ఎంతో ప్రయత్నం చేశారు. విగ్రహ ప్రారంభోత్సవంలో వచ్చిన వారి లిస్ట్ తీయమని అన్నాడట వాళ్లకు పెన్షన్‌లు ఆపుతాడట ఎవడబ్బ సోమ్ము అనుకుంటున్నావు ఎర్రబెల్లి నీ అబ్బ సోమ్మా.. మీ పెత్తనం ఎంటి.. మీ జాగిరా.. నీ ఇలాకనా.. ప్రజలు బాంచన్ అనాలా.. మీ కాళ్లదగ్గర సేవ చేయాలా.. ఎరబ్రెల్లిమీద మేము ఆరోపణలు చేసిన మాట వాస్తం దమ్ముంటే పబ్లిక్‌ఫోరం పెట్టండి జర్నలిస్టులను పిలుద్దాం.. ప్రతిపక్షాలను పిలుద్దాం.. ప్రజలను పిలుద్దాం.. మీరు సుద్దపూస అయితే నిరూపించుకోండని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి నాయకులు రామునాయక్, బోజ్యానాయక్, యాకుబ్‌నాయక్‌లతోపాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేసీఆర్ మాటలకు మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పోతన, చాకలి ఐలమ్మ, దొడ్డికొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న పుట్టిన గడ్డ అని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, కడియం, రాజయ్యలు ఉప ముఖ్యమంత్రులుగా పదవులు వెలగబెట్టారు ఒక్క డిగ్రీ కాలేజీ తేలేదు, దొరల కింద బానిసగా ఉన్నారు. రాజయ్య బాగోతం చాలా పెద్దదని, వైద్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గోసిపెట్టుకుంటే దొరలు ఊరుకోరని అవినీతి ఆరోపణలు చేసి ఉపముఖ్యమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేస్తే రాజయ్యకు సిగ్గులేకున్నా మాదిగ బిడ్డలకు ఉంటుందన్నారు. రాజయ్య దోచుకున్నదానిలో కేసీఆర్‌కు వాటా ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ భిక్షవల్లే రాజయ్య ఎమ్మెల్యే అయ్యాడని నియోజకవర్గంలో వందపడకలు, మండలానికి 30పడకల ఆస్పత్రి ఎక్కడ పోయాయన్నారు. ఎమ్మెల్యే సన్నాసి బహిరంగంగా ఎమ్మెల్యే ఇజ్జత్ తీశాడన్నారు. మూడెకరాలు ఉపముఖ్యమంత్రి, దళితులు ఎవరు అడగలేదని, కేసీఆర్ ఇస్తానన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఎస్సీకార్పోరేషన్ నిధులు ఇవ్వలేదని, దళితబంధులో 30శాతం కమిషన్ తీసుకుంటున్న ఎమ్మెల్యే రాజయ్య, దొకబాజీ దయాకర్‌రావుకు ఓనమాలు రావన్నారు. దయాకర్‌రావుకు ఓనమాలు నేర్పింది కడియం శ్రీహరి అని పేర్కొన్నారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తానని ఇవ్వలేదని, ఉద్యమంలో రబ్బరు చెప్పులు లేనోళ్లు ఇవ్వాల కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఆరూరి రమేష్‌ను ఎమ్మెల్యేను చేస్తే భూములు లాక్కుంటున్నారని, మాదిగలకు పౌరుషం చచ్చిపోయిందా.. కడియం శ్రీహరన్న దొరల దగ్గర బానిసయ్యావా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం బెల్టుషాపులు, ల్యాండ్ మాఫీ, డ్రగ్స్ మాఫియా, ఇసుకమాఫియా కొనసాగుతుందని మండిపడ్డారు. ఉన్నత చదువులు చదివిన గొల్లకురుమల యువతను గొర్లు కాసుకోమంటున్నారని, ఉద్యోగాలు లేక యువత హమాలీ పనిచేస్తున్నారని, చెప్పులు అమ్ముకుంటున్నారని తెలిపారు. లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే తొమ్మిదేళ్ల ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో యువత జీవితాలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగాలు ఇచ్చామని తెలంగాన రాష్ట్రాన్ని ఇచినచంది సోనియమ్మ అని, ఏం తప్పుచేశామని కాంగ్రెస్‌పార్టీని ఓడగొట్టారని ఆవేదనతో ప్రజలను అడిగారు. సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. రైతులకు రెండులక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యానికి ఐదుక్షలు అందిస్తామని తెలిపారు. నీ అబ్బా కేసీఆర్ నీ గడికోటను బద్దలు కొట్టి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలోటీపీసీసీ రాష్ట్ర ప్రధాన క్యార్యదర్శి సింగపురం ఇందిర, మాజీ మంత్రి షబ్బీర్‌అలీ, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సుదర్శన్‌రెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, దొమ్మాటి సాంబయ్య, జులుకుంట్ల శిరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులకు సవాల్‌గా దొంగతనాలు..

**-అదును చూసి దండుకుంటున్న కేటుగాళ్లు**

**-అంతరాష్ట్ర ముఠా పనేనని అనుమానాలు..?**

**-జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా దొంగతనాలు**

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా దొంగతనాలు జరుగుతున్నాయి. పోలీసులకు సవాల్ చేస్తూ గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. 24గంటలు గడువకముందే జిల్లా కేంద్రంలో మరో దొంగతనం చోటు చేసుకోవడం పట్టణ వాసులను భయాందోళనకు గురి చేస్తుంది.



**-అదును చూసి కన్నం..**

దొంగలు అదును చూసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీసులు ఇటీవల బందోబస్తు డ్యూటీలకు వెళ్తున్నారు. ఈనేపథ్యంలోనే దొంగతనాలు పెరిగిపోయాయి. సిఎం కేసిఆర్ పర్యటన నేపథ్యంలో ఇటీవల కాలంలో భూపాలపల్లి పోలీసులు జగిత్యాల, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం, కొండగట్టు ప్రాంతాలకు బందోబస్తుకు వెళ్లారు. ఈసమయంలోనే దొంగలు వారి చేతి వాటం ప్రదర్శించారు.

**-మితిమీరుతున్న వైనం..**

జిల్లా కేంద్రంలో జరుగుతున్న దొంగతనాలు రోజు రోజకు మితి మీరిపోతున్నాయి. గతంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో నాలగు దొంగతనాలు అలాగే మెయిన్ రోడ్‌లోని ఓమొబైల్ షాప్, జ్యూవెలరీ షాప్‌లో చోరికి యత్నం, అలాగే కృష్ణకాలనీలోని శివాలయం, శాంతినగర్ కాలనీలో సైతం దొంగలు ఇప్పిటికే తమ చేతివాటాన్ని ప్రదర్శి ంచారు. ఇటీవల కాలంలో ఈనెల 15వ తేదీన మున్సిపాలిటీ పరిధిలోని మిలినీయం క్వాటర్స్ లో ఓదొంగ పోలీసులకు సైతం పట్టుబడ్డారు. అది జరిగి 24గంటలు గడవకముందే మరల శుక్రవారం తెల్లవారుజామున మున్సిపాలిటీ పరిధిలోని ఎల్బీనగర్‌కు చెందిన అమ్మ రాజయన అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు అతని ఇంటిని పరిశీలించారు.

**-నిద్రావస్థలో నిఘా..!**

దొంగతనాలను కట్టడి చేయాల్సిన నిగా వ్యవస్థ పూర్తిగా విఫలమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దొంగతనాలను కట్టడి చేయడం ఎందుకు ప్రత్యేకంగా ఉన్న సిసిఎస్ పోలీస్ పెట్రోలింగ్ మరియు బ్లూకోర్ట్ సిబ్బంది ఎక్కడ కానరావడం లేదు. అలాగే ఉన్న పోలీస్ అధికారులు కూడా నిఘాపట్ల పెద్దగా దీస్టి పెట్టడం లేదని బాహటంగా చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా పోలీస్ శాఖ స్పందించి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పట్టణవాసుతు వేడుకుంటున్నారు.




# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి గడప ప్రతిష్ఠాపన




**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మండలంలోని రమణక్కపేట గ్రామంలో అంబేద్కర్ కాలనీలో స్వయంభు శ్రీ మల్లికార్జున స్వామికి దేవాయలం నిర్మించడంలో భాగంగా శుక్రవారం రోజున దేవాలయంలో గడపను ప్రతిష్టాపించారు. శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి గడప దాత గొల్లపల్లి ప్రసాద్, వాడగూడెం గ్రామస్తులు. ఈ యొక్క మహోన్నతమైన శుభ కార్యక్రమానికి కాలనీవాసులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మంగపేటలో అంబరాన్ని అంటిన కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మంగపేట ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఘనం గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన సంద ర్భంగా తెలంగాణ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి, తదుపరి గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసి హాస్పిటల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా సభ్యులు పచ్చ శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మాజీ జడ్పీటీసీ సిద్ధం శెట్టి వైకుంఠం, జిల్లా జీవ వైవిద్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు, మండల నాయకులు, యడ్లపల్లి నర్సింహా రావు, చిట్టీమల్ల సమ్మయ్య, పోలిన హరిబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, కుంట ఏడుకొండలు, మాలి కంఠ శంకర్, మండల మైనారిటీ అధ్యక్షులు అప్జల్, యూత్ మండల అధ్యక్షులు గుమ్మల వీరాస్వామి, ఎస్టి సెల్ అధ్యక్షులు తోలేం నర్సింహారావు, బిసి సెల్ అధ్యక్షులు శానం నరేందర్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మోదుగు బాబు, మాజీ మహిళా అధ్యక్షురాలు కాటూరి సుగుణ, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య, రావుల రమణ, యాగ్గడి అర్జున్, సోయం ఈశ్వర్, చదలవాడ సాంబశివరావు, ఉడుగుల శ్రీనివాస్‌యాదవ్, కొమరం లక్ష్మయ్య, గాదె శ్రీనివాస్‌చారి, చల్లగురుగుల తిరుపతి, బచ్చలకూర ప్రసాద్, రాజమల్ల సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీణ్, కేక్కం జగదీష్, సందీప్, విష్ణు, కిషోర్, కర్రీ శ్రీను, ప్రశాంత్, సుంకోజు ప్రశాంత్, కోరం సంతోషం, మగల రమేష్, యర్రంశెట్టి రామకృష్ణ, లోడే కృష్ణ, గౌని రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నాటు సారా తయారీ కేసులో ఒకరిపై పిడి యాక్ట్ కేసు నమోదు

**ఖానాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



ఖానాపురం మండలంలోని నాజీ తండాకు చెందిన అజ్మీర బాలు అనే వ్యక్తి వివిధ ఎక్సైజ్ కేసులలో బెల్లము,పటిక నిలువ చేసి నాటు సారా రవాణా చేసి పట్టుబడినందుకు వరంగల్ జిల్లా కలెక్టర్ అతనిపై పీడీ యాక్ట్ అమలు చేయవలిసిందిగా ఆదేశాలు జారీ చేసినారు.అట్టి ఆదేశాల మేరకు అతనిపై కేసు నమోదు చేసి చర్లపల్లి సెంట్రల్ జైలుకు పంపినట్లు ఎస్‌హెచ్ఓ ఎస్.రాజసమ్మయ్య పేర్కొన్నారు.నాటు సారా తయారు చేసిన అమ్మిన,నాటు సారా తయారికీ ఉపయోగించు బెల్లము మరియు పటిక ఈస్ట్ రావాణా చేసిన నిలువ చేసిన ఇతరులకు అమ్మిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కల్వంకుట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వ ర్యంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహిం చారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్య కర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు భగవంతున్ని ప్రార్థిం చారు. అనంతరం సామాజిక వైద్య శాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. స్థానిక ఎంపిడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. దేశానికే స్పూర్తినిచ్చే విధంగా అన్ని రంగాలలో అగ్ర గామిగా నిలిపారన్నారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందించి దేశం అబ్బు రపోయే విధంగా రాష్ట్రాన్ని అభి వృద్ధి చేసి తెలంగాణ పథకాలు దేశ ప్రజలకు అందించాలనే లక్ష్యంతో భారత రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారన్నారు. అలుపెరగని పోరాట యోధుడు, తెలంగాణ జాతి పిత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ సందర్భంగా కొనియా డారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సీనియర్‌నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూనూరు అశోక్ గౌడ్,, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న, చంద్రబాబు, సీనియర్ నాయకలు దడిగల సమ్మయ్య, గండేపల్లి నర్సయ్య, పర్వతాల రమేష్, రాంనర్సయ్య, సర్దార్‌పాషా, ఈసం స్వరూప, కొండాయి చిన్ని, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

**నడికూడ,ప్రభాతవార్త:**



నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో జింకజువ్వా తిరుపతి అనే రైతు యొక్క పత్తి షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది.వారి ఇంట్లో 25 క్వింటాళ్ల వరకు పత్తి ఉండగా దాదాపు 50 వేల విలువ గల 8 క్వింటాల్ పత్తి కాలిపోవడం జరిగిందని రైతు తెలిపారు.ఆరుగాలం కష్టపడి చేతికచ్చిన పంట అమ్ముకునే సమయంలో కాలిపోయి నష్టపోవడంతో రైతు కన్నీరుమున్నీరు అయ్యాడు.నష్టపోయిన రైతుకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని కాంగ్రేస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కోరారు.

# భారీగా అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎఫ్ బియ్యం స్వాధీనం

**ఏటూరునాగారం ప్రభాతవార్త:**

ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ దందాపై విజిలెన్స్ అధికారులు డిప్యూటి తహసీల్దార్ రామ్‌చందర్, నితీష్‌లు దాడులు నిర్వహించారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని తాళ్లగడ్డలో ఓ ఇంట్లో రహస్యంగా అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజా పంపిణీ రేషన్ బియ్యం పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అధికారులకు ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు మండలాలలో ఉన్న ప్రతి గ్రామాల నుండి ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రజా పంపిణీ రేషన్ బియ్యం ఇవ్వడంతో రేషన్ అక్రమ దందా నిర్వాహకులు ఇంటింటికి తిరిగి రూ.ఆరుకు కిలో బియ్యం చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అక్రమ సంపాదన అలవాటు పడ్డ కొంతమంది రేషన్ డీలర్లతో ముందస్తు ఒప్పందం కుదురించుకుని అక్రమ బియ్యం దందాకి రేషన్ మాఫియా అక్కడక్కడే ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని గుట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయంలో రైస్ మిల్లులకు, మహారాష్ట్ర ఇతర ప్రాంతాలకు ప్రజా పంపిణీ రేషన్ బియ్యం అక్రమంగా తరలించి రూ.లక్షలను సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెలువెత్తడంతో జిల్లా వ్యాప్తంగా రేషన్ బియ్యం అక్రమ దందా బట్టబయలవడంతో అక్రమ రేషన్ బియ్యం దందాపై విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గత కొన్ని రోజులుగా అనుమానాస్పదంగా ఉన్న రేషన్ షాపులపై నిఘా పెట్టి రేషన్ బియ్యం ఎక్కడెక్కడ అక్రమంగా నిలువ చేస్తున్నారు. ఎవరు కొనుగోలు చేస్తున్నారు. అనే విషయాలపై ఆరా పెట్టి, గట్టి నిఘా పెట్టడంతో అక్రమ రేషన్ బియ్యం దందాకు చెక్కు పెట్టేందుకు దాడులు నిర్వహించి అక్రమ రేషన్ బియ్యంను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న అక్రమ బియ్యాన్ని ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ పాయింటుకు తరలించారు. ఎవరైనా అక్రమ బియ్యం పక్కదోవ పట్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుపడిన బియ్యంపై పూర్తి సమాచారం సేకరణకు చరవాణి ద్వారా ప్రయత్నిస్తే అందుబాటులో అధికార యంత్రాంగం లేదు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు స్థానిక గ్రామ సేవకులు గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.





పరకాల వార్త

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

పరకాల-ప్రభాతవార్త

సనాతన సంస్కృతిలో పండుగలంటే కేవలం విశ్రాంతి కోసమో, ఆహ్లాదం కోసమో ఉద్దేశించబడినవి కాదు. ప్రతి సంబరంలోనూ ఆధ్యాత్మికత, దైవికత ఉంటుంది. ప్రతి పండుగకు వైజ్ఞానిక, ఆరోగ్య, శాస్త్రీయ కారణాలుంటాయి. ఆ రోజులలో ప్రత్యేక పర్వదినాలు ఏర్పరిచారు మన మహర్షులు. అందులో చెప్పుకోదగ్గ విశిష్టమైన పండుగ శివరాత్రి. శివరాత్రే యోగరాత్రి. శివరాత్రికి రోజు ప్రకృతిలో ఉండే తరంగాలు, అంతరిక్షం నుంచి వెలువడే కాస్మిక్ కిరణాలు విశ్వ మానవ వికాసానికి, మనిషి తన పరిపూర్ణమైన రూపాన్ని తెలుసుకోవడానికి, ఆత్మ సాక్షాత్కారానికి తోడ్పడుతాయి. అందుకే శివరాత్రికి కొన్ని ప్రత్యేక నియమాలు విధించారు. ఈ నేపథ్యంలో ఒకప్పుడు పల్లెల్లో భక్తిపారవశ్యం ఎక్కువగా ఉండేది కాలక్రమేణా పట్టణాలకు సైతం విస్తరించి భక్తి భావం పెరుగుతూ వస్తుంది. కాగా పరకాల డివిజన్ శివక్షేత్రాలు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాలను పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. దాదాపు వందల ఏళ్లనాటి ఆలయాలు కాకతీయుల కాలం నాటి శిల్పకళా



సంపద ప్రతి గ్రామంలో కాకతీయులు నిర్మించిన దేవాలయాలు నేటికీ చెక్కుచెదరకుండా నేటికీ పూజలందుకుంటున్నాయి. పట్టణంలోని భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి శివరాత్రి పర్వదినాన వేలల్లో భక్తులు దర్శించుకుంటారు. ఇందుకై ఆలయాన్ని విద్యుత్ దీపకాంతులతో సుందరాయమానంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఉమా మహేశ్వర దేవాలయం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని అలంకరించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. హనుమాన్ దేవాలయాల్లో కూడా శివరాత్రి పూజలు, జాగరణ పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు ఘనంగా చేశారు. డివిజన్‌లోని వివిధ మండలాల్లో శివాలయాలను ఘనంగా ముస్తాబు చేశారు. పరకాల మండలంలోని వివిధ గ్రామాల్లో నేటి శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. పట్టణంలో వెలిసిన భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాల కోసం ముస్తాబయింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని అంగరంగ వైభవంగా జరిగే శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా దేవాలయంలో జరిగే సేవలు అర్చనలు, అభిషేకాలు, రుద్రాభిషేకం, శివరాత్రి రోజు సాయంత్రం శివ కల్యాణం సేవలో పాల్గొని తరించగలరన్నారు. భక్తులు స్వామివారిని దర్శించి దర్శనానంతరం తీర్థ ప్రసాదాల కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## శరవేగంగా సాగుతున్న నూతన మున్సిపల్ భవన నిర్మాణం

**సకల హంగులతో తీర్చిదిద్దుతున్న వైనం**

**అతిత్వరలోనే ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్**

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

పరకాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



పరకాల పట్టణ ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న పరకాల పురపాలక సంఘం కార్యాలయం భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు పౌర సేవలను చేరువ చేయాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృషితో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ భవనంను వచ్చే నెలలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. తుది దశకు చేరుకున్న భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అత్యాధునిక మౌళిక సదుపాయాల కల్పన దిశగా నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక డిజైన్‌తో ఉద్యోగులు, ప్రజలకు అత్యంత సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. సువిశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న కార్యాలయ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ కౌంటర్, ఇంజనీరింగ్, మీ సేవ, టౌన్ ప్లానింగ్, హానిటేషన్, ప్రహారీ, పార్కింగ్ గ్రీనరీ, టైల్స్ త్రాగునీటి వసతి వెయిటింగ్ హాల్, పౌరుల వసతులు తదితర పనులను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కౌన్సిల్ సమావేశాల నిమిత్తం 50 మంది కూర్చునేందుకు విశాలమైన పెద్ద హాల్, సీటింగ్ తదితర సౌకర్యాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాద దంపతుల హంతకులను కఠినంగా శిక్షించాలి

**- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్**

పరకాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

గత రెండు సంవత్సరాల క్రితం అత్యంత దారుణంగా పట్టపగలు నడిరోడ్డుపై అతి కిరాతకంగా హత్యగావించబడ్డ హైకోర్టు న్యాయవాద దంపతులు గుట్టు వామన్ రావు- నాగమణిల హంతకులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ త్వరగా జరగాలని పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పలు బార్ అసోసియేషన్ల పిలుపు మేరకు శుక్రవారం పరకాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నేడు బ్లాక్‌డేగా పాటించి అనంతరం కోర్టు ఎదుటకు చేరుకొని పెద్ద ఎత్తున వామన రావు నాగమణి దంపతుల హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ నే అభియోగాలను ఎదుర్కొంటున్న వ్యక్తులను ఛార్జ్ షీట్లలో వారి పేర్లను చేర్చాలని, నిందితులను కఠినంగా శిక్షించినప్పుడే ప్రజలకు చట్టం పట్ల నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఒంటేరు రాజమౌళి, వి.చంద్రమౌళి, గంగ్ర నరేష్‌రెడ్డి, తోట పరమేశ్వర్, కే.కార్తిక్, తక్కం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు మైనార్టీల శుభాకాంక్షలు

పరకాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఆయురారోగ్యాలతో ఆనంద జీవితాన్నివ్వాలని పరకాల టీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ బియాబాని అభిలాషించారు. శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఈద్గా మజీద్ ఆవరణంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మైనార్టీల సంక్షేమం కోసం



అనేక పథకాలు ప్రకటించిన కేసీఆర్‌ను అల్లాహ్ అబ్బారకే అంటూ ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మహ్మద్ జలాలోద్దీన్, సాదిక్, యాకుబ్‌షరీఫ్, అజ్గర్‌అలీ, దర్గా పీఠాధిపతి ఖాజాఫరోద్దీన్, మహ్మద్ సఫీ, ఎస్డీ గౌస్, మత గురువులు, ఇమామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన సంబురాలు

**- అన్ని వార్డుల్లో కేక్ కటింగులు**

**- కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**- పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు**

**- దేశ రాజకీయాలకు కేసీఆర్ అవసరం**

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలో అంబరంగా సంబురంగా తెరాస నాయకులు, కార్యకర్తలు నిర్వహించుకున్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్‌లు చేసి పండుగలా నిర్వహించారు. పలువార్డుల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, పండ్ల పంపిణీ చేపట్టారు. అలాగే సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో తెరాస నాయకులు భారీ కేక్‌లను ఏర్పాటు చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. అలాగే పలువురు కౌన్సిలర్లు సీఎం కేసీఆర్ నిండు నూరేళ్ల



ఆయురారోగ్యాలతో ఉండాలని పాలు అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు చేపట్టి పండ్లు పంపిణీ చేశారు.

**ప్రత్యేక పూజలు... ప్రార్థనలు...**

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆలయాల్లో పూజలు, దర్గా, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో సీఎం కేసీఆర్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే చర్చిలో ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలయంలో సీఎం కేసీఆర్ పేరిట అభిషేకం, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**దేశ రాజకీయాలకు సీఎం కేసీఆర్ అవసరం: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

దేశ రాజకీయాలకు సీఎం కేసీఆర్ అవసరముందని దేశ రాజకీయాల్లో కూడా క్రియాశీల పాత్ర సీఎం కేసీఆర్ కొనసాగించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొంగలపాలు కాకుండా రథసారథిగా వ్యవహరించి తెలంగాణ అభివృద్ధికి ప్రధాతగా సీఎం కేసీఆర్ మారారన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్ వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టలేరని ప్రజల కష్టాలను తెలిసిన వ్యక్తి మన సీఎం కేసీఆర్ కావడం తెలంగాణ ప్రజల అదృష్టమన్నారు. విద్యుత్, వైద్య, విద్యారంగాలను భలోపేతం చేయడంతో పాటు త్రాగునీరు, సాగునీరు అందించే పథకాలను పకడ్బంధీగా అమలు చేసి, సంక్షేమం అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో నెంబర్ వన్ సీఎంగా దేశానికి దిక్సూచిగా మారిన కేసీఆర్‌కు మరొకరు సాటి రాలేరన్నారు. అనేక సంక్షేమ పథకాలను చేపట్టి నేరుగా లబ్ధిదారులకే అందించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సీఎం కేసీఆర్ నిలిచారన్నారు. సీఎం కేసీఆర్ జన్మదినం అంటే తెలంగాణ ప్రజలందరికి పండుగలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి దేవుడిచ్చిన గొప్ప వరం

**ప్రకృతి పరిరక్షణకు హరిత ఉద్యమాన్ని చేపట్టిన ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ కేసీఆర్ జన్మదిన వేళ- పలకరించిన పుడమి తల్లి;చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రగతి రథసారథి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్ రావు 69వ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలసముద్రం లోని పార్కులో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మేయర్ గుండు సుధారాణితో కలిసి మొక్కలను నాటి ఘనంగా కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకనాడు గల గల పారేటి గోదారమ్మ తెలంగాణ చెంతన ఉన్న ప్పటికీ ఈ ప్రాంతం ఒక ఎడారి,ఆకలి కేకలకు చిరునామా కానీ మన బక్క పల్చని ఉక్కు మనిషి కేసీఆర్ దృఢ సంకల్పంతో రాష్ట్రాన్ని సాధించి, గోదారమ్మను బీడు భూములకు మళ్లించి అనతి కాలంలోనే ఆయన పక్కా ప్రణాళికతో వెక్కిరి ంచిన రాష్ట్రాలు ఔరా అని నోళ్ల వెళ్ళబెట్టు కునేలా..! దేశానికి ఒక రోల్ మాడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని చీఫ్ విప్ కొనియాడారు.కేసీఆర్ 69వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు అత్యంత ఇష్టమైన హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలను నాటి వాటిని పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 20 శాతం విస్తీర్ణంతో ఉన్న దేశంలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణ 2021లో ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ ప్రకారం రెండవ స్థానానికి చేరుకుందని అందుకు హరిత ప్రేమికుడిగా గర్వపడుతున్నాని వినయ్ భాస్కర్ అన్నారు.అర్బన్ పార్కులను, ప్రధాన రహదారులు చాలా గొప్పగా అభివృద్ధి చేస్తూ హరిత తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని చీఫ్ విప్ అన్నారు.ఆయన జన్మదినం సందర్భంగా బాలసముద్రంలో చేపట్టిన ఈ పార్కుకు కేసీఆర్ ఉద్యాన వనంగా నామకరణ చేసి ఉద్యానవనం అభివృద్ధి బాధ్యతను చేపడుతామన్నారు. తెలం గాణ జాతిపితగా కేసీఆర్‌ను కొలిచే తెలంగాణ ప్రజానీకం ఆయన జాతీయ రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటున్నారని,దేశ సమగ్ర మౌళిక వనరుల,దేశం ఎదుర్కొంటున్న సమస్య లపై సంపూర్ణ అవగాహన ఉన్న కేసీఆర్‌ను ప్రధానమంత్రి కావాలని ఆయన ఆయుర్ ఆరోగ్యాలతో గొప్పగా వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఋణవిమోచన కమిషన్ ఛైర్మన్ నాగుర్ల వెంక న్న, కుడా ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాల్ అధికారులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదిత రులు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకలు..

**భద్రకాళి అమ్మవారి సన్నిధిలో కేసీఆర్**

తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన కారణజన్ముడు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మది నాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక అర్చన,పూజ కార్యక్రమాలు నిర్వహించారు.రాజ్యాధినేత అభివృద్ధి-సంక్షేమ పాలనను సాగిస్తున్న కేసీఆర్ ఆయుర్ ఆరోగ్యా లతో ఐష్ట ఐశ్వర్యాలతో దేశానికి సేవలు అందిం చాలని అర్చకులు ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం కేసీఆర్ వీరాభిమాని మాలకుమ్మరి పరుశురాములు ఆధ్వర్యంలో భద్రకాళి దేవాలయం వద్ద ఘనంగా జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూడా ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, కల్పలత సూపర్ బజార్ వైస్ ఛైర్మన్ షఫీ, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశవ రెడ్డి,చెన్నా పాటి దీప్తి, పానుగంటి శ్రీధర్, నక్క వివేక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రెస్ క్లబ్ కమిటీ బాధ్యతల స్వీకరణ

**ఈసీ మీటింగ్‌లో పలు తీర్మానాలను ఆమోదం**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**



గ్రేటర్ వరంగల్ నూతన కమిటీ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టింది. ప్రెస్ క్లబ్‌లో ఉదయం ముందుగా వేదపండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం, ఆశీర్వచణ కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ఆధ్వర్యంలో ఈసీ మీటింగ్ జరిగింది. కార్యదర్శి ప్రవేశపెట్టిన పలు తీర్మానాలకు సభ్యులంతా ఆమోదం తెలిపారు. వరంగల్‌లో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అలాగే, కాజీపేట, హసన్‌పర్తి, మీడియా పాయింట్‌లకు నిర్వాహణ ఖర్చుల కోసం నెలవారీగా పదివేల రూపాయలను ప్రెస్‌క్లబ్ చెల్లించాలని నిర్ణయించారు. ప్రెస్‌క్లబ్‌లో జరిగే ప్రెస్ మీటింగ్‌ల విషయంలో, ప్రెస్ క్లబ్‌హాల్ నిర్వాహణ, పారదర్శకంగా ఆదాయ, వ్యయాల నిర్వాహణ తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఎన్నికైన కమిటీపైన, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పైన నిరాధరణ ఆరోపణలు, సామాజి మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు, నిందారోపణలు చేయకూడదని సూచించింది. ఎవరైనా అతిక్రమిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కమిటీ హెచ్చరించింది. నూతన కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా స్వీటు బాక్సుల పంపిణీ, కంటివెలుగు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడంపై అభినందన తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను, దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్వర్రావు, యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, విష్ణువర్ధన్, ఈసీలు, హరీష్, శ్రీకాంత్, అంజనేయులు నయీంపాషా, వేణుగోపాల్, దిలీప్, సంజీవని, భరత్, మంచాల రాజు, విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు హన్మకొండ జిల్లాలోని కరుణాపురంలోని కొలంబో లెప్రసీ కాలని, ధర్మసాగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లస్కర్ సింగారం అర్బన్ హెల్త్ సెంటర్లో మొక్కలు నాటి రోగులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్యతెలంగాణగా మార్చుటకు రాష్ట్ర బడ్జెట్‌లో ఎన్నడు లేని విధంగా ఆరోగ్య రంగానికి అధిక నిధులను కేటాయించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.బి. సాంబశివరావు, ధర్మసాగర్ జడ్పిటిసి పిట్టల శ్రీలత, వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటరమణ, జడ్పి కోఆప్షన్ మెంబర్ జుబేదా, అడిషనల్ డీఎంహెచ్‌వో డా. మదన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ లాంగ్ లీవ్ అంటూ నినదించిన కేయూ బీఆర్ఎస్‌వి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :**



కేయూ మొదటి గేటువద్ద బీఆర్ఎస్‌వీ కేయూ ఇన్‌ఛార్జి జెట్టి రాజేందర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్‌వి వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ బైరి నిరంజన్, డాక్టర్ పాలమాకుల కొమురయ్య దేశ రాజకీయాల్లోకూడా రాణించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి కుంటుపడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన బీఆర్ఎస్‌తోనే మార్పు సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వి నాయకులు లంక రాజగోపాల్, కొనుకటి ప్రశాంత్, శృంగారపు విష్ణు, మునికుంట్ల జలేష్, పిన్నింటి విజయ్‌కుమార్, పస్తం అనిల్, దగ్గుల వినోద్, రత్నం అశోక్, గజ్జిసాయి, మోహన్, శివ, రాజు, కార్తిక్ పాల్గొన్నారు.

# ఆటో స్టార్‌లను తొలగించేలా తెలిగించేలా చర్యలు తీసుకోవాలి



**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్, భవన్ నక్కలగుట్ట హన్మకొండ కార్పొరేట్ కార్యాలయంలో శుక్ర వారం సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్న మనేని గోపాల్‌రావు, డైరెక్టర్ బీ వెంకటేశ్వర్‌రావు, పి.గణపతి, మోహన్‌రెడ్డి, బీ తిరుపతిరెడ్డిలతో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసీఫాబాద్ ఎస్ఈలతో, డీఈలతో, ఎస్ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమా వేశంలో సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మాట్లా డుతూ రైతులు ఆటో స్టార్లను తొలగించేలా తెలియజెప్పాలని ఎస్ఈలను కోరారు. 33/11 కేవీ ట్రిప్పింగ్స్, బ్రేక్‌డౌన్, అంతరాయాలు తగ్గిం చాలన్నారు. ఎస్ఇ, డీఇలు విధిగా సబ్‌స్టేషన్లు తనిఖీ చేసి అందులో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఓవర్‌లోడ్ ఫీడర్లను గుర్తించి వాటిపై లోడ్‌బారం పడకుండా లోడ్ మళ్లింపు చేయాలన్నారు. దత్తత తీసుకున్న గామాలలో సమస్యలు లేకుండా తీర్చిదిద్దాల న్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.వెంక టేశ్వర్‌రావు, పి.గణపతి, మోహన్‌రెడ్డి, ఇంఛార్జి డైరెక్టర్ తిరుపతిరెడ్డి, సీజీఎంలు అశోక్‌కుమార్, సదర్‌లాల్, రాజుచౌహన్, బీకంసింగ్, కేవన్.గుప్తా, ఎస్ఈలు, డీఈలు, ఎస్ఏవోలు, డీఈ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయాలు

**- భక్తుల పూజలకు సర్వం సిద్ధం**

**-శివనామస్మరణతో మార్మోగనున్న ఆలయాలు**



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

మహాశివరాత్రికి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఆలయాలు సర్వాంగ సుంద రంగా ముస్తాబు య్యాయి. ప్రధాన ఆలయాలైన వెయ్యి స్తంభాల గుడితో పాటు తదితర ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కలెక్టర్ సీక్తా పట్నాయక్‌తో పాటు కూడా అధికార యంత్రాంగం ఆలయాల్లో పూజలకు సర్వం సిద్ధం చేశారు.

# పెరటి తోటల పెంపకంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

**కొత్తగూడ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

పెరటి తోటల పెంపకంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం కెవికె మల్యాల ప్రొగ్రామ్ కొఆర్డినేటర్ డాక్టర్ మాలతి ఆధ్వర్యంలో కొత్తగూడ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ పెరటి తోటల పెంకం వాటి ప్రాముఖ్యత గూర్చి వివరించారు.వివిధ రకాల కూరగాయలు,పండ్ల సాగు విధానం గూర్చి తెలుపారు.అదే విధంగా ఉద్యానవన శాస్త్రవేత్త రాంబాబు పవర్‌పాయింట్ ప్రజన్‌టేషన్ ద్వారా పెరటి తోటల పెంపకం సేంద్రియ ఎరువులు పశువుల పేడ వర్మికంపోస్టు, వేపగింజల కషాయం వాడి పెంత కోవాలన్నారు. రసా యన ఎరువులు వాడకుండ సాగు చేసుకోవా లని తెలుపారు. పెరటి తోటలు పెంచేవిధానం గూర్చి తెలిపారు.వివిధ రకాల పంటలలో లభించే పోషకాలు,విటమిన్ గూర్చి తెలుపారు.ఈ



కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ రామలక్ష్మి,ఏఈవో రాజులతోపాటు అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

ముగ్ధుంపురం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె దావఖానాల ద్వారా గ్రామీణ నిరుపేదలకు 24 గంటల వైద్యం అందుబాటులో ఉంటుంది. ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్ రావు పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నర్సంపేట రూరల్ మండలం ముగ్ధుంపురం గ్రామంలో పల్లె దావఖానాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తునటువంటి కంటి వెలుగు–2 కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండబడేటువంటి నిరుపేదలకు, వృద్ధులకు కంటి సమస్యలున్న అందరికీ కూడా 100శాతం పరీక్షలు నిర్వహించి వారికి పూర్తి వైద్య సదుపాయాలు కల్పించడం కోసమే తెలంగాణ ప్రభుత్వం ఉందని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 59 హెల్త్ సబ్ సెంటర్స్ పల్లె దావఖానాలు మంజూరు కాగా



ఇప్పటికే 22 పల్లె దావఖానాలను నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింది. మిగతావి త్వరలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి, సర్పంచ్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో, వైద్య సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ శోభారాణి యాది సభను విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ స్వర్గీయ డా.కందాల శోభారాణి యాది సభ(సంస్మరణ)ను విజయవంతం చేయాలని పాపయ్యపేట గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శోభారాణి ఇటీవలే హన్మకొండలో అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. గ్రామ స్థాయి నుండి శోభారాణి యూనివర్సిటీ స్థాయిలో అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానానికి ఎదిగిందన్నారు. పలు అంశాలపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందిందన్నారు. అలాంటి ప్రొఫెసర్ ఎంతో మందికి ఆదర్శ ప్రాయురాలుగా నిలిచిందన్నారు. అలాంటి ప్రొఫెసర్ సంస్మరణ సభ గ్రామంలో చేపడుతున్నందున శ్రేయోభిలాషులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, ఉప్పరి రామచంద్రు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి ప్రతాప్‌రెడ్డి, గ్రామీణ వైద్యుడు కత్తి స్వామిగౌడ్, దామోదర్‌రెడ్డి, గాలి శ్రీనివాస్, అబ్బదాసి యాకయ్య, మేరుగు నారాయణ, కన్నం కుమార్, బోడ రవి, మేడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**19న మాజీ చైర్మన్ సంస్మరణ సభ...**



చెన్నారావుపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19న మాజీ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ రాధారపు సాంబరెడ్డి సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని సొసైటి అధ్యక్షులు ముద్దసాని సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఇటీవలే మాజీ చైర్మన్ సాంబరెడ్డి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఇందుకు గాను సొసైటి ఆధ్వర్యంలో చేపడుతున్న సంస్మరణ సభకు రైతు సభ్యులు, డైరెక్టర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐదు కోట్ల రూపాయల చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసికి చెందిన మొత్తం 480 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఐదు కోట్ల విలువ చేసే చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది ప్రజల యోగ క్షేమాలు తెల్సిన మహోన్నత వ్యక్తిగా కేసిఆర్‌ని అభివర్ణించారు. నేడు వారి జన్మదినం సందర్భంగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, అన్ని మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇతర ప్రజాప్రతినిధులు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు


**నర్సంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, క్లస్టర్స్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

**దుగ్గొండిలో...**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకను కట్ చేశారు. పలువురికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కామిశెట్టి ప్రశాంత్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూస రమేష్, నాయకులు శంకేషి రమేష్, పోలోజు లింగమూర్తి, గైని మురళి, యాదగిరి మధు, తదితరులు పాల్గొన్నారు. కాగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్ఇవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, నరేష్, సిహెచ్ఎన్ మేరి, ఏఎన్ఎంలు భవాణి, సవతి, ఆశాలు సునిత, సరళ, పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**



మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కేక్‌ను కట్ చేయడంతో పాటు పండ్ల పంపిణి చేపట్టి బానా సంచాకాల్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, మాజీ వైస్ ఎంపిపి పాలెపు రాజేశ్వర్‌రావు, కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి వివిధ గ్రామాల టీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పాత్రికేయులను కించపరచడం ఎంపిపికి సిగ్గు చేటు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



గౌరవ ప్రదమైన పదవిలో ఉన్నటువంటి ఎంపిపి పాత్రికేయులను కించపరిచే విధంగా మాట్లాడటం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బల్గూరి నరేందర్‌రెడ్డి అన్నారు. అమ్మో ఎంపిపి అంటూ వార్త దినపత్రికలో గురువారం ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై అతిగా స్పందించిన ఎంపిపి బాదావత్ విజేందర్ సంజాయిషి ఇవ్వలేక సమాదానం చెప్పలేక నకిలీ పాత్రికేయుడితో విలేకరిని అవమానించి కించపరిచేలా ఆడియో సోషల్ మీడియాలో పోస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయులకు ఎంతో గౌరవం ఉందన్నారు. వాస్తవాలను వెలికి తీస్తూ సమస్యలను పరిష్కరించేందుకు మార్గం చూపిస్తారన్నారు. అలాంటి వారి పట్ల ఎంపిపి వ్యవహరించిన తీరు సరికాదన్నారు. కేవలం వ్యక్తిగతంగా ఇలా ఆరోపణలు చేసినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా ఎంపిపి పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లెంకాలపల్లి రాజు, కొత్తపల్లి కర్నాకర్, మేర్గు కుమారస్వామి, అందె నాగరాజు, భూంబత్తుల రాజు, కుక్కల గణేష్, కాసాని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసన సామార్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చెన్నారావుపేట తొలిమెట్టు నోడల్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఫిజికల్ సైన్స్ యూపి లెవల్ సమావేశం, కాంప్లెక్స్ హెచ్ఎం రజిని ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలో వివిధ పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలపై సమీక్షా కొనసాగించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే తొలిమెట్టు కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచి వారిని వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, బాలాజీరావు, నర్సయ్య, మల్లయ్య, నర్సింహారెడ్డి, అజామ్, సూరయ్య, ఇంద్రసేనారెడ్డి, వీరభద్రయ్య, విజేందర్, సిఆర్‌పిలు సంపత్, స్వామి పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణి

**నెక్కొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి కేసి ఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నెకొనంకడ మండల కేంద్రానికి చెందిన కందిక వెంకన్న కుమార్తె జాహ్నవికి కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, ఈదునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ✦ తెలంగాణ జన హృదయ నేత సిఎం కేసిఆర్
- ✦ బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్న సిఎం
- ✦ జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి
- ✦ ములుగు జడ్పీటీసీ సకినాల భవాని
- ✦ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 69 వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరుకున్నారు. ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జడ్పీటీసీ సకినాల భవానీ, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు హాజరు కాగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ఆంధ్ర వలసవాదుల పాలనలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాణాలకు తెగించి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిన జన హృదయ నేత కేసిఆర్ అన్ని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిదేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో సమగ్రంగా అభివృద్ధి చేశారని ఆయన తెలిపారు. 24 గంటల కరంటు, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్ లతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న తెలంగాణ జాతి పిత సిఎం కేసిఆర్ అని ఆయన అన్నారు. జడ్పీటీసీ సకినాల భవాని మాట్లాడుతూ సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ పెట్టి భారత దేశం ప్రజలకు మంచి పాలన అందించాలనే లక్ష్యంతో ఉన్నారని ఆమె అన్నారు. ఎనిమిదేళ్ల కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆమె తెలిపారు. కేసిఆర్ పాలనలో ములుగు జిల్లా ఏర్పాటుతో పాటు ఎంతగానో అభివృద్ధి చెందిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి ములుగు జిల్లా అధ్య క్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, యూత్ నియోజ కవర్గ నాయకులు కోగిల మహేష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, వేల్పూరి సత్యనారాయణ రావు, ఈజీఎస్ ఏపీఓ సునీత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

● ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి ● ఎఫ్ఎల్ఎన్‌తో విద్యార్థులకు ఎంతో మేలు ● స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ జనగాం బాబురావు ● స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ సలేంద్రం



**వెంకటాపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వారేనని, వారి అభ్యున్నతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో అసిస్టెంట్ సెక్రటరీ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఆర్పీలు శ్రీనివాస్, షర్మిల, వేణు గోపాల్ తో పాటు కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు హాజరయ్యారు. కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ఎన్ ప్రోగ్రాం గురించి మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. విద్యార్థుల్లో తెలుగు, ఇంగ్లీషు భాషల్లో చదువడం, రాయడం, గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జనగాం బాబురావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు టిఎల్ఎం ఉపయోగించి బోధన చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పాఠశాలల్లో సక్రమంగా అమలు చేయాలని ఆయన సూచించారు. కరోనా సమయంలో విద్యార్థులు చదువులో వెనుకబడ్డారని, వారిని అన్ని సబ్జెక్టులో ఫర్ఫెక్ట్ చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో ప్రతి నెల నిర్వహించిన పరీక్షల ఫలితాలను ప్రగతి పత్రాల్లో నమోదు చేయాలని, ఆన్‌లైన్ కూడా నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పనకు మన ఊరు మన బడి ప్రోగ్రాం లో నిధులు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. సీఆర్పీ కుమార్ పాడియా, రికార్డు అసిస్టెంట్ సత్యం, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఆసరా

**ములుగు జడ్పీటీసీ సకినాల భవాని**
**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**

**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** సిఎంఆర్ఎఫ్ తో పేదల జీవితాల్లో వెలుగు నిండుతున్నాయని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన డి. రవి కి ములుగు జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో రూ. 60 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా శుక్రవారం జడ్పీటీసీ సకినాల భవాని, బాదం ప్రవీణ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానాలో చికిత్స పొందిన బాధితులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలో ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, ములుగు టౌన్ అధ్యక్షులు చెన్న విజయ్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు కోగిల మహేష్, నాయకులు రాజా హుస్సేన్, రాం దాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పై బదిలీ వేటు

**ఇంచార్జీ ప్రిన్సిపాల్‌గా పాలకుర్తి శ్రీధర్**
**అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన యాక్**
**ములుగు జిల్లా అధ్యక్షులు పంబిడి శ్రీధర్ రావు**






**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్, వైస్ ప్రిన్సిపాల్ అయాజ్ ఖాన్ లపై బదిలీ వేటు పడింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్‌గా పనిచేసిన కరుణాకర్‌ను చల్వాయి మోడల్ స్కూల్‌కు, వైస్ ప్రిన్సిపాల్ అయాజ్ ఖాన్‌ను బండారు పల్లి మోడల్ స్కూల్‌కు బదిలీ చేశారు. ఇటీవల మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులంతా కలిసి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై కలెక్టర్‌కు, డీఈఓ లకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన డీఈఓ, వెంకటాపూర్ ఎంఈఓ తో కలిసి మోడల్ స్కూల్ లో జరిగిన గొడవ లపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను చల్వాయి, బండారుపల్లి మోడల్ స్కూల్ లకు బదిలీ చేశారు.

### డీఈఓ, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన యాక్...

జవహర్ నగర్ మోడల్ స్కూల్‌లో జరిగిన గొడవపై డీఈఓ జి. పాణిని విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం పట్ల యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ములుగు జిల్లా అధ్యక్షులు పంబిడి శ్రీధర్ రావు కలెక్టర్‌తో పాటు, డీఈఓలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్‌లో జరిగిన గొడవపై యాక్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు, డీఈఓలకు ఫిర్యాదు చేశామని, స్పందించిన అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

## పీవోను ఆహ్వానించిన ఆలయ కమిటీ



**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా నేడు జరిగే శివ పార్వతుల కళ్యాణమహోత్సవంలో హాజరు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు తాడూరి రఘు, కమిటీ సభ్యులు శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో పీవోను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవో అంకిత్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ అర్చకులు సుదర్శన స్వామి, ఆలయ కమిటీ సభ్యులు భట్టు తిరుపతి, కుమ్మరి చంద్రబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేశ్‌కి నేత సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:

దేశ్‌కి నేత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కొత్తవాడ ప్రాంతంలో మాస్టర్ హోటల్ వద్ద ఉద్యమకారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం రాజ్‌కిషోర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎనుమాముల మార్కెట్ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి, కుమారస్వామి దంపతులు హాజరై కేక్ కట్ చేసి వైభవంగా వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ దిక్సూచి అని కేసీఆర్ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు ఆయన వెంట కేవలం పది మందితో ఉద్యమం ప్రారంభమై దేశ రాజకీయాల్లోనే ప్రకంపనలను సృష్టించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని మరల అదే స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో ముందుకు నడిచి భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో ముందుంచాలని అన్నారు. అనంతరం విచ్చేసిన ముఖ్య అతిథులను పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలతో అప్యాయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బొల్లు సతీష్, గోపాల స్వామి, గుడి డైరెక్టర్, మనుబోతుల పద్మ, మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల పద్మ, బీఆర్ఎస్ నాయకులు నంబి మురళి, రాము, సునీల్, సుమంత్, శ్రావణ్, రహేనా, మమత ఉపేంద్ర, శ్రావణి, కుమార్, శ్రీకర్ వినయ్, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం జన్మదిన వేడుకలకు పండ్లు పంపిణీ



నడికూడ, ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ 69వ జన్మదినం సందర్భంగా నాగుర్ల యువసేనా నాయకులు వరికెల కిషన్‌రావు, లోకటి నగేష్ ఆధ్వర్యంలో నడికూడ మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించి చిన్నారులతో కేక్ కటింగ్ చేయించి సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు, పంట పొలాల్లో వ్యవసాయ కూలీలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలందరి ఆశీస్సులు ఉంటాయన్నారు. తెలంగాణ రైతు రుణ విమోజన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నడికూడ మండలంలో వేడుకలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల యువసేనా నాయకులు వాంకె రాజు, మొర్రి నాగరాజు, ముదిరాజ్ సొసైటి చైర్మన్ శ్యామ్‌రాజు, తాళ్ళ వంశీ, కిన్నెర రాజు, శ్రీధర్, అట్టెం బాబు, గోనెల రమేష్, మోకిడి రాజు, కిన్నెర రవి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలో పేదలకు సైకిల్ బహూకరణ



ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ పుట్టిన రోజు సందర్భంగా మాజీ కార్పొరేటర్, కూడా డైరెక్టర్ ఎలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 23వ డివిజన్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పేదలకు వస్త్రాలు, కొత్తవాడకు చెందిన పేద చేనేత కార్మికుడైన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త బూర రవికి ఎలగం శ్రీనివాస్ మానవీయత దృష్టితో వృత్తి రిత్యా అవసరం అని భావించి 7వేలు విలువ చేసే కొత్త సైకిల్‌ను 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వారాజు కుమారస్వామి చేతుల మీదుగా బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు దువ్వల రాజేందర్, అగిగొప్పుల సంపత్, మండల శంకర్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు బొల్లు సతీష్, నంబి మురళి, సందెలు దామోదర్, రాము, బి.సమ్మయ్య, నాగరాజు, శరత్, చందు, రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి



భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 17:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి జక్కుల అనిత రమేష్ ప్రారంభించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ అంధత్వ నిర్మూలనకు కెసిఆర్ తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు వినియోగించుకుని విజయ వంతం చేయాలని అన్నారు. కంటి వెలుగు పరీక్షలు మండలంలోని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకుని కళ్ల అద్దాలు, మందులు అవసరమైన శస్త్ర చికిత్స చేయించుకోవాలని, వైద్యాధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్ భాస్కర్, స్థానిక సర్పంచ్ స్వాతి నాగరాజు, ఎంపిటిసి రమ ఆంజనేయులు నాగరాజు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి, బడుగులకు బాసటగా నిలిచేది బీజేపి మాత్రమే

## పెసరు విజయచందర్‌రెడ్డి



నడికూడ, ప్రభాతవార్త:

పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడేది, బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచేది కేవలం బీజేపి ప్రభుత్వమేనని బీజేపి పార్టీ పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ డా. పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామ ంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ మూల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్ట్రీట్ కార్నర్ సమావేశంలో విజయచందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మాటలు తప్ప సీఎం కేసీఆర్‌కు చేతలు తెలియవని అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం పక్కన పెట్టిందని అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పాటుపడేది, బడుగుల కోసం బాసటగా నిలిచేది కేవలం బీజేపి ప్రభుత ్వమేనని అన్నారు. నిరుద్యోగుల కోసం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, అసెంబ్లీ రద్దు చేసి మళ్ళీ ఎన్నికల తర్వాత ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులకు ఆశ పెట్టడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి సింగవేన రవిందర్ యాదవ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు సుధీర్ నాయకులు మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీఎం కెసిఆర్ 69వ జన్మదిన వేడుకలు



హసన్ పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 17:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 69వ జన్మదినం పురస్కరించుకుని మండల కేంద్రంలోని 55వ డివిజన్ భీమారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్ సెంటర్లో డివిజన్ అధ్యక్షులు అటికం రవిందర్, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ పాల్గొని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు బంగారు తెలంగాణ ప్రదాత, నాలుగున్నర కోట్ల ప్రజల జీవ నాడి ప్రజా సంకల్ప నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టర్ బాబు, ఎర్రగట్టు గుట్ట ఆలయ చైర్మన్ చింతల లక్ష్మణ్, డైరెక్టర్లు కంచర్ల త్యాగరాజు, దేశిని భరత్, రాయకంటి సధాకర్, సంగాల చిన్న, గుంజె సాయికుమార్, మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి, రాయకంటి సరేష్, నాతి సమ్మయ్య, బేతెల్లి వినయ్, సంగాల సరోజన, నమిండ్ల సరోజన, గడ్డం భరత్, జక్కుల భగత్, జక్కుల రాహుల్, సంగాల శంకర్, పోగుల రమేశ్, గజాల గోవర్ధన్, బూర రాంరాజ్, బూర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్య మండలి భూపోరాట పాటల చిత్రీకరణ

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 17:

మండలంలోని సూరారం గ్రామ శివారులోని వృషవాసుల ఆధ్వర్యంలో ప్రజానాట్య మండలి నాయకులు శేషు అధ్యక్షతన పాటల చిత్రీకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజనర్సు, రాష్ట్ర కమిటి సభ్యులు బాద నర్సయ్య కాలనీలోని గుడిసె వాసులతో నృత్యం చేస్తూ నటించారని అన్నారు. భవిష్యత్తులో భూపోరాటానికి తమవంతు సహకారం ఉంటుందని మూడు నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వక పోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మర్రి శ్రీనివాస్, గండా మొండయ్య, నిమ్మల మనోహర్, ఆరెపల్లి చంద్రమౌళి, మర్రిపల్లి తిరుమల, గడ్డం లలిత, సూర మొగిలి, శనిగరపు రాజ కొమురయ్య, మేకల విజయ తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల పరపతి సంఘం అధ్యక్షులుగా గనబోయిన శ్రీనివాస్

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 17:

మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలోని మూడవ పురుషుల పరపతి సంఘం అధ్యక్షులుగా గనబోయిన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సంఘం వార్షిక మహాసభ నిర్వహించగా ముఖ్య అతిధిగా సమితి అధ్యక్షులు జాన ప్రవీన్ హాజరయ్యారు. ఈ వార్షిక సభలో నూతన అధ్యక్షునిగా గణబోయిన శ్రీనివాస్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లుగా సంఘ పర్యవేక్షకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 515మంది సభ్యులతో పొదుపు సంఘం నిర్వహించగా 97లక్షల 60వేలు నిల్వ ఉన్నట్లుగా తెలిపారు. సంఘ సభ్యులకు అవసరాలకోసం ఎంతో ఉపయోగ పడుతుందని సంఘంకు ప్రతి సభ్యుడు అండగా ఉండాలని అప్పుడే సంఘం అందరికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతరబోయిన రవిందర్, కూట్ల రాజయ్య, ప్రభాకర్, మాలోతు రాం సంగ్, వంగ రమేష్, కుదురుపాక శ్రీనివాస్, అలుగు చంద్రమౌళి, అలుగు శ్రీధర్, రాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఫస్ట్ క్లాసులో పాస్ అవ్వాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్ సుల్తానా

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 17:

కష్టపడి చదివితేనే పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవుతామని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు మిశ్రీన్ సుల్తానా అన్నారు. శుక్రవారం మండలంలోని గురుకుల పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పరీక్షలు రాయడం కోసం జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్షలు నిర్వహించామని ఈ పరీక్షలకు దాదాపు 200మంది పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు మాల వేణు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ కమిటి భాధ్యతల స్వీకరణ

ఈసి మీటింగ్‌లో పలు తీర్మాణాలు ఆమోదం

ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటాం

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 17:**
గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటి శుక్రవారం ఉదయం వేద పండితుల ఆద్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీ బాధ్యతలు చేపట్టింది. అనంతరం అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్ ఆధ్వర్యంలో ఈసి మీటింగ్ నిర్వహించారు. కార్యదర్శి ప్రవేశ పెట్టిన తీర్మానాలకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సంధర్బంగా వేముల నాగరాజు మాట్లాడుతూ వరంగల్‌లో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయనున్నట్లు అలాగే కాజీపేట, హసన్‌పర్తి మీడియా పాయింట్ నిర్వాహన ఖర్చులకు ప్రతి నెల పదివేల రూపాయలు ప్రెస్‌క్లబ్ చెల్లిస్తుందని తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో జరిగే నిర్వాహనలో ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా పారదర్శకంగా కొనసాగిస్తామని ఎవరైనా గౌరవ సభ్యులు ప్రెస్‌క్లబ్ అభివృద్ధి కోసం ఇచ్చే సలహాలు సూచనలు స్వీకరిస్తామని ఎవరైనా ప్రెస్‌క్లబ్‌పై నిరాధార ఆరోపనలు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగతంగ దూషించ రాదని సూచించారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, దుర్గా ప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, విష్ణువర్ధన్, ఈసీ మెంబర్స్ హరీష్, శ్రీకాంత్, ఆంజనేయులు, నయీంపాషా, వేణుగోపాల్, దిలీఫ్, సంజీవ్, భరత్, మంచాల రాజు, విజయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలోని గొల్లపల్లిలో 10 లక్షల రూపాలయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రార ంభమయ్యాయి.గ్రామ సర్పంచ్ గూడెం క్రిష్ణమూర్తి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నడికూడ మండల ప్రజాప్రతినిదులు,మండల నాయకులు,గ్రామ పాలకవర్గం తదితరులు పాల్గొని ప్రారంభించారు.

## మండల సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ధర్నా

**హసన్ పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 17:**
మండలంలోని చింతగట్టు రైస్ మిల్ దగ్గర నుండి తెలంగాణ తల్లి విగ్రహాం వరకు రహదారి అద్వాన్నంగా ఉందని మండల సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా మండల సిపిఎం నాయకులు పుల్ల అశోక్ మాట్లాడుతూ చింతగట్టు రైస్ మిల్ దగ్గర నుండి తెలంగాణ తల్లి విగ్రహాం వరకు నిత్యం ఎందరో పాద చారులు, వాహన దారులు ఆటోలు వెల్తాయని ఈ రోడ్డులో కంకర పోసి సంవత్సర కాలం అవుతుందని కంకర తేలినా స్తానిక నాయకులు అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే సంబందిత అదికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు నార్మాణం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నద్దునూరి లలిత, దామెర రవిందర్, రాజ్య లక్ష్మి, సాగర్, యాదగిరి, ఐలయ్య, యాకూబ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినయోగం చేసుకోవాలి

66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్



**హసన్ పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 17:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వర్దన్న పేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివ కుమార్‌లు అన్నారు. మండలంలోని 66వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమానకి ముఖ్య అతిదిగా పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్షలు మండలంలోని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకుని కళ్ల అద్దాలు, మందులు అవసరమైన శస్త్ర చికిత్స చేయించుకోవాలని, వైధ్యాధికారులకు సహాకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశం ఇంకో నెలరోజుల పాటు అందుబాటులో ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబందిత అధికారులకు పిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా.వాణిశ్రీ, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, విజయ్ రావు, సూపర్ వైజర్ లక్ష్మన్, ఆప్టమాలజిస్టు, శివనందిని, డిఈవో సునీత, రాధిక, ఎల్‌పిహెచ్ సంతోష్, బిజెపి నాయకులు మారపెల్లి రాంచద్రారెడ్డి, తాళ్ల పెల్లి రమేశ్, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, సుమన్, తిరుపతి రెడ్డి, కుంభాస్కర్, సాయికిరణ్ మారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**హసన్ పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 17:**
తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రవేశ పెట్టిన ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 36,37,43,44 శక్తి కేంద్రాల ఇంచార్జి తాళ్ల పెల్లి బాలక్రిష్ణ గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని జయగిరి గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు జిల్లా బిజెపి అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమంతో బిఆర్ఎస్ అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని ఇంచార్జీలకు కార్యకర్తలకు నాయకులకు సూచించారు. నియోజక వర్గ స్థాయిలో ఎమ్మెల్యేతో పాటు అనుచరులు కార్పోరేటర్ల అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆయుష్మాన్ భారత్, వీధి దీపాల పథకం, టాయిలెట్లు, తదితర పథకాలే అని రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, కిసాన్‌మోర్చా రాష్ట్ర నాయకులు మారపెల్లి రాంచద్రారెడ్డి, సీనియర్ నాయకులు ఆలేటి అశోక్, 44వ బూత్ అధ్యక్షులు కొంగటి హెమంత్ 36వ బూత్ అధ్యక్షులు గుర్రాల సంతోష్, 43వ బూత్ అధ్యక్షులు ఆలేటి విజయ్, 37వ బూత్ అధ్యక్షులు బొక్క శివ ముఖ్య నాయకులు కంపెట శ్రావణ్ కుమార్, యాటకల రాజ్ కుమార్, కొంగటి రాజు, ఒజ్జి కుమార్, ఆలేటి వేణు, యాటకాల రమేశ్, బత్తిని సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నడికూడ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి ఆద్వర్యంలో నిర్వహించారు.నడికూడ మండల ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా మండల కేంద్రంలో అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మండల,గ్రామ ప్రజాప్రతినిదులు పాల్గొని కేక్ చేసి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిశేకం చేయడం జరిగింది.అలాగే మండల కేంద్రంలో ఉన్నద పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్,స్కూల్ పిల్లలకు,అంగన్వాడి పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.




## ప్రపంచంలోనే రైతు భీమా వర్ధించే రాష్ట్రం తెలంగాణ

జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్



**బీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 17:**
ప్రపంచంలోనే రైతు భీమా వర్ధించే ఎకైక రాష్టం తెలంగాణ మాత్రమేనని జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్పాటి మహెందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కెసిఆర్ 69వ జన్మదిన వేడుకల కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్టంతో పోల్చితే రాష్టం వచ్చాక తెలంగాణ స్వర్ణయుగంగా మారిందని కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని ఆ ఘనత తెలంగాణ రాష్ట్ర సాధకులు బంగారు తెలంగాణ ప్రదాత, నాలుగున్నర కోట్ల ప్రజల జీవ నాడి ప్రజా సంకల్ప నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రవేశ్, జడ్పిటిసి వంగ రవి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు మండల సరేందర్, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొంరయ్య, ఎంపిటిసి అప్పని పద్మ, బొల్లంపల్లి రమేశ్, రంగయ్యపల్లి ఎంపిటిసి రఘుపతి, మాణిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవి, రంగయ్య పల్లి సర్పంచ్ హెమ రాము, ముస్తాపూర్ సర్పంచ్ ప్రభాకర్, గుడుకందుల రాజు, గుడుకుందుల పూర్ణచందర్, వివిద గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసిఆర్ పుట్టిన రోజు వేడుకలు

సీఎం కేసిఆర్ కారణ జన్మడు నగర మేయర్ గుండు సుధారణి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ముఖ్యమంత్రి కేసిఆర్ కారనజన్ముడని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్‌లోని మల్లికార్జున స్వామి ఆలయం(కుంటి భద్రయ్య ఆలయం) సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి ఘనంగా సీఎం కేసిఆర్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేసిఆర్‌కు నిర్వచనం క అంటే కారణజన్ముడు, సి అంటే చిరస్మరణీయుడు, ఆర్ అంటే అందరి తల రాతను మార్చిన మహానాయకుడు అని కొనియాడారు. ప్రజల ఆకాంక్షల పెన్నిధిగా సీఎం కేసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఎనలేని అభిమానం, ఆశీస్సులతో వారు మరెన్నో ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని పేద ప్రజలను రైతులను కార్మికులను ఆదుకోవాలంటే కేసిఆర్ లాంటి నేత రాష్ట్రానికే కాదు భారత దేశానికి అవసరమని రాభోయే రోజుల్లో దేశం మొత్తం సేవ చేసే విధంగా అందరి దేవతల దీవెనలు కేసిఆర్‌కు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాడిక నాగరాజు పదివేల రూపాయలతో కొనుగోలు చేసిన వాటర్ ట్యాంక్‌ను శివరాత్రి సందర్భంగా మేయర్ చేతుల మీదుగా ఆలయానికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సదాంత్, వాడిక నాగరాజు, సట్టా రాజు, ఇల్లందు శశిధర్, లక్ష్మణ్, నటేష్‌లోకేష్, కుల్ల నవీన్, రణపాక కుమార్, శ్రీనాథ్, గట్టు చందు మాల్వా రాజు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి గులాబీ పూలతో అభిషేకంచేశారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, చిల్పూర్ గుట్టచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, గుర్రం రాజు పాల్గొన్నారు.

**-పాలకుర్తిలో..:**

సీఎంకేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం పాలకుర్తి మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు మాటూరి యాకయ్య, కళింగరావు, చత్రునాయక్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, మండలపార్టీ కార్యదర్శి ఎం.ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**-బచ్చన్నపేటలో..:**

తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత జనహృదయనేత సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, జిల్లా జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీపీ భావండ్లపల్లి నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కర్నాల వేణు, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, నరగామశాఖ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

**-లింగాలఘణపురంలో..:**

రాష్ట్ర సీఎం జన్మదిన సందర్భంగా మండల ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో బొల్లంపల్లి నాగేందర్, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, బోయిని రాజు, ఉపసర్పంచ్ గువ్వల రవి, వార్డుసభ్యులు నరేష్, ఎంపీడీవో, ఏపీవో, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

**- రఘునాథపల్లిలో..:**

ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలకేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, నియోజకవర్గ ప్రచార ఇన్‌చార్జి తాటికొండ వెంకటేశ్, శివరాత్రి రాజు, మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**- కొడకొండ్లలో..:**

మండలకేంద్రంలో ఉపాధిహామీ ఉద్యోగస్తుల జేఏసీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఉపాధిహామీ ఉద్యోగస్తులు కేక్‌కట్‌చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీవో నరిగే కుమారస్వామి హాజరై మాట్లాడుతూ తమ మీద కనికరం ఉంచి ఉపాధిహామీ ఉద్యోగస్తుల లాగా పేస్కేలు జీతం ఇవ్వాలని, తమకు కూడా పెన్షన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలోటెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్, యాకయ్య, సుధీరన, ఫీల్డ్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

**- జఫర్‌గడ్‌లో..:**

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్సీ కడియం ఎహరి ఆదేశాల మేరకు మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బానోతు రాజేష్‌నాయక్, కుల్లమోహన్‌రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గోనెల జయపాల్‌రెడ్డి, మంద మల్లేశ్, గండి మల్లికాంబ, గాదెపాక అనిత, భూక్యపార్వతి, బదావత్‌దేవి, మేడిపల్లి రాజేశ్వరి, ఎంపీటీసీ బదావత్ దేవేందర్, యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు, నాగరాజు, దస్తగిరి, సారంగం, ముజీబ్ పాల్గొన్నారు.




## రూ.2కోట్లతో పాలకుర్తిలో సేవాలాల్ భవనం

**- మంత్రి దయాకర్‌రావు**



**పాలకుర్తి, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** సంత్ శ్రీ సేవాలాల్ 284వ జయంతిని పురస్కరించుకుని ఈనెల 26న నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో ఒక ఎకరం స్థలంలో రూ.2కోట్లతో పాలకుర్తిలో సేవాలాల్ భవనం, ఎకరం స్థలంలో ఒక గుడి, ఫంక్షన్‌హాల్ ఏర్పాటుకు ఈనెల 26న ప్రత్యేక పూజలు, శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా మహారాష్ట్ర నుంచి సేవాలాల్ ఆరాధ్య పండితులను రప్పిస్తున్నట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా లంబాడీ గిరిజనులు తరలిరావాలని, సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాల యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్‌సేవాలాల్ మహారాజ్ బంజరాల ఆరాధ్యదైవమని సమాజానికి నిజమైన సేవకుడు సంత్ సేవాలాల్ అని కొనియాడారు. సీఎం కేసీఆర్ బంజారాల కోసం 3వేల 146తండాలను గ్రామపంచాయ తీలుగా మార్చి వారి ఆత్మగౌరవం పెంచారని, సంప్రదాయబద్ధంగా ఆయన బోధనలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ తండానుంచి లంబాడీలు తరలిరావాలని, ప్రతీ మండలానికి కనీసం 3వేల మంది భార్యాభర్తలు జంటలుగా కలిసి రావాలన్నారు. సమావేశంలో బంజార నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి..

**- పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**



**జఫర్‌గడ్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపడితేనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జఫర్‌గడ్ మండలంలోని కూనూరు, ఉప్పుగల్ వరకు కాంగ్రెస్ హాత్‌సే హాత్ జోడోయాత్ర కొనసాగింది. కాంగ్రెస్ హాత్‌సే హాత్ జోడోయాత్ర ఉదయం కూనూరు నుంచిఉప్పుగల్లు మీద స్టేషన్‌ఘన్‌పూర్ వరకు కొనసాగింది. రేవంత్‌రెడ్డి పంట పొలాల్లో, కల్లుగీత కార్మికులతో పంచాయతీ సిబ్బందితో పాదయాత్ర పొడవున ప్రజలకు అభివాదం చేస్తూ పలకరిస్తూ ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుంటూ యాత్ర కొనసాగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంటగ్యాస్ రూ.500కు ఇస్తామని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీచేస్తామని హామీ ఇచ్చారు. జీపీ కార్మికులను పలకరిస్తూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత హెల్త్‌కార్డులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే ప్రతీ ఒక్కరికి లబ్ధిచేకూరుతుందన్నారు. బీఆర్ఎస్‌పార్టీ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర, అమృతరావు, సాంబయ్య, మండలపార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, ఎంపీటీసీ సిరబోయిన సంధ్య శ్రీనివాస్, మాదారం రజిత యాకయ్య, డానియల్, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్ల జాబితా ప్రకటన



**రఘునాథపల్లి, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** మండలంలోని కంచనపల్లి గ్రామంలో 30డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు సంబంధించిన అర్హులైన వారి జాబితాను శుక్రవారం గ్రామ సభలో తహసీల్దారన మహ్మద్ అన్వర్ ప్రకటించారు. ఈకార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గంగామణి, ఆర్ఐలు బలరాం, అన్వేష్, గ్రామసర్పంచ్ గవ్వాని విజయనాగేశ్వరరావు, ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివాజి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబం చేతిలో బందీ అయ్యింది

**-బీజేపీ రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి**

**బచ్చన్నపేట, ఫిబ్రవరి17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబం చేతిలో బందీ అయ్యిందని బీజేపీ రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని కొన్నె, దబ్బగుంట పల్లి గ్రామశక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో, గ్రామ ప్రజలతో పెద్ద ఎత్తున ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ రాష్ట్రనాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఒక కుటుంబం చేతిలో బందీ అయ్యిందని, భూ దందాల పేరిట, మద్యం పేరిట రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నారని, మన జనగామ ఎమ్మెల్యే స్థానికేతరుడు అయినా రెండుసార్లు గెలిపించాం కానీ ఈ రోజు ఆయన భూకబ్జాలు తప్ప మరోపనిలేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బండిసంజయ్ నాయకత్వంలో బీజేపీ కమలం పువ్వు మాత్రమే వస్తుందన్నారు. కొన్నె గ్రామంలో ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి కొట్లాడిందని, అదేవిధంగా కొన్నె మండలం కోసం కూడా అదేవిధంగా సబ్బండ వర్గాలు ఏకమై కొట్లాడి సాధించేవరకు ఊరుకోవద్దన్నారు.



కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి, దబ్బగుంటపల్లి గ్రామసర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి, మండల కిసాన్‌మోర్చ అధ్యక్షులు ఉమ్మెంతల మల్లారెడ్డి, శక్తికేంద్ర ఇన్‌చార్జి ఉమ్మెంతల బాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజెవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, బూత్ అధ్యక్షులు అంబాల రాములు, మైల రమేష్, రొండ్ల కనకారెడ్డి పాల్గొన్నారు.

## హరితహారం, నర్సరీలు, కంటివెలుగుక్యాంపులను పరిశీలించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా కలెక్టర్ శుక్రవారం జిల్లాలోని లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీలను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే హరితహారానికి సరిపడా మొక్కలను సిద్ధంగా ఉంచాలని, నర్సరీల నిర్వహణ క్రమంతప్పకుండా పర్యవేక్షించాలని ఆయన అన్నారు. అనంతరం జనగామ మండలం పెంబర్తి గ్రామంలోకంటి వెలుగు క్యాంపులు పరిశీలించి పరీక్షలకోసం వచ్చిన లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. పరీక్షలను బట్టి వారికి కంటి అద్దాలను సిద్ధం చేయాలని పరీక్షలకోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, జనగామ తహసీల్దార్ బి.రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్‌గా బండి రాజయ్య

మల్హర్‌రావు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



తెలంగాణ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా మండలకేంద్రమైన తాడిచర్ల దళిత సామాజిక వర్గానికి చెందిన బండి రాజయ్య నియామకమైనట్లు వారు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులకు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## దేవస్థానం డైరెక్టర్‌గా అనంతుల రమేష్ బాబు

కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయ దేవస్థానం డైరెక్టర్‌గా కాటారం మండలకేంద్రానికి చెందిన అనంతుల రమేష్ బాబు నియమితులయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నియామకానికి సహకరించిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెదెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లతో పాటు బిఆర్ఎస్ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆర్యవైశ్య కులాన్ని గుర్తించి దేవస్థానంలో సముచిత స్థానం కల్పించినందుకు గాను ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం



కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్ మునిమంద బాలయ్య, సిఒ భరత్‌లకు శుక్రవారం యంపిడిఓ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. యంపిఒ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, బీరెల్లి కరుణాకర్, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నిమ్మల సుధాకర్ తల్లి నిమ్మల లక్ష్మీ ఇటీవల మరణించింది. కాగా శుక్రవారం లక్ష్మీ దశదిన కర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు హాజరై పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. వారితో పాటు బోడ ఏడుకొండలు, మంతెన సుమన్, గద్దం ప్రదీప్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# కాళేశ్వరంలో పటిష్టమైన బందోబస్తు

**-జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి




మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా కాళేశ్వరంలో పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్న నేపథ్యంలో శుక్రవారం కాళేశ్వరంలో భద్రతా చర్యలపై ఎస్‌పి పోలీసు అధికారులతో సిబ్బందితో సమీక్షించి, పలు సూచనలు సలహాలు అందజేశారు. అంతకముందు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు, వాహనాల మళ్లింపు, పార్కింగ్ ప్రదేశాలు, దేవాలయం వద్ద భద్రతను ఎస్‌పి పరిశీలించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ..భక్తుల భద్రతే ధ్యేయంగా పోలీసు శాఖ పని చేస్తుందని, ప్రజలు, భక్తులు సహకరించాలని కోరారు. కాళేశ్వరం మొత్తం సిసి కెమెరాల నిఘాలో ఉందన్నారు. 200మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, పోలీసు అధికారులు, సిబ్బంది భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకొని, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే నది ప్రవాహం నేపథ్యంలో ఘాట్ల వద్ద, నిర్దేశిత ప్రదేశాల్లో స్నానాలకు వెళ్లాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## దొంగను చాకచక్యంగా పట్టుకున్న బ్లూకోర్టు కానిస్టేబుల్స్

భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎండి క్వార్టర్స్‌లో దొంగతనం చేస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయతనం చేస్తుండగా బ్లూకోర్టుకు చెందిన కానిస్టేబుల్స్ రాజు, మహేష్‌లు చాకచక్యంగా వ్యవహరించి వెంబడించి పట్టుకున్నారు. ఈనెల 15న భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎండి క్వార్టర్స్‌లో పెరుమాండ్ల శ్రీకాంత్ అనే వ్యక్తి దొంగతనంకు పాల్పడి పోలీస్‌లను చూసి పారిపోతున్న క్రమంలో బ్లూకోర్టు పోలీసులు రాజు, మహేష్‌లు వెంబడించారు. దొంగను పట్టుకొని విచారించగా బంగారం, వెండి అభరణాలు, అతని వెంట తెచ్చుకున్న బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు భూపాలపల్లి సీఐ రాజిరెడ్డి తెలిపారు. దొంగలను పట్టుకున్న బ్లూకోర్టు కానిస్టేబుల్స్‌ను ఈ సందర్భంగా సీఐ రాజిరెడ్డి అభినందించారు.

## ధన్వాడలో సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని ధన్వాడ గ్రామంలో సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించిన ప్రతులను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో మండల యూత్ ఉపాధ్యక్షుడు చకినాల రాజయ్య, సోషల్ మిడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, చింతకాని ఉపసర్పంచ్ అమృత సంతోష్, నాయకులు రజనీకాంత్, బోడ ఏడుకొండలు, జంగిలి రమేష్, ముదురుకోళ్ల సురేష్, సుమన్, బబ్బులు, సంతోష్, కుమారస్వామి, ఉదయ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గనుల వద్ద సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



సీఎం కేసిఆర్ జన్మదినానందు పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కాగా కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. బ్రాంచీ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, బడితెల సమ్మయ్య, సదానందం, కేటికే 1ఎ గని వద్ద జరిగిన కార్యక్రమంలో నాయకులు ఏబూసి ఆగయ్య, మిరిపాల సర్సంగరావు, మండ సంపత్, గడిపే చక్రపాణి, అన్నాడి మల్లారెడ్డి, మొగిలి, దుర్గం రవి, ఆసరి శ్రీనివాస్, బాలాజి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకురావాలి

**-న్యాయవాది పూసాల రాజేంద్రప్రసాద్**

కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

హైకోర్టు న్యాయవాదులు గట్టు నాగమని వామన్‌రావుల హత్య జరిగి రెండు సంవత్సరాలు పూర్తయిన కానీ నిందితులను వెలికి తీయడంలో ప్రభుత్వం విఫలమైందని న్యాయవాది పూసాల రాజేంద్రప్రసాద్ ప్రకటనలో ఆరోపించారు. అంతేగాకుండా నిందితులకు శిక్షపడడం కూడా ఆలస్యం అవుతుందన్నారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, న్యాయవాదులకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# కారణజన్ముడు సిఎం కేసిఆర్

**-జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

**-ఘనంగా సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు**

కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



కారణజన్ముడు సిఎం కేసిఆర్ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలో గల ప్రభుత్వ ఐటిఐ, జూనియర్ కళాశాలల్లో కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ..రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలో గుర్తింపు తెచ్చిన గొప్ప పరిపాలన అధ్యక్షుడు కేసిఆర్ అని అన్నారు. భారతదేశాభివృద్ధి కోసం కంకణం కట్టుకున్న గొప్ప రాజకీయవేత్త కేసిఆర్ అని కొనియాడారు. అనంతరం పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, రైతు బంధు అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఊర వెంకటేశ్వర్ రావు, గాలి సడువలి, మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండగోర్ల వెంకటస్వామి, సీనియర్ నాయకులు దోలి అర్జయ్య, మండల లక్ష్మారెడ్డి, బాసాని రవి, బొద్దు రాజబాపు, మల్లేష్, జక్కు శ్రావణ్, మున్న, యూత్ ఉపాధ్యక్షులు చకినాల రాజయ్య, తిరుపతి, చకినాల ప్రశాంత్, అమృత సంతోష్, రజనీకాంత్, రజినికుమార్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

**రక్తదానం చేసిన ఎమ్మెల్యే**

**తదితరులు**

**రోగులకు పండ్లు పంపిణీ**



*భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ జాతీయ అద్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆద్వర్యంలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో సీఎం కేసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిభిరంను ఏర్పాటు చేయగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేయగా, పట్టణంలోని మానసిక వికలాంగులకు, వృద్దులు, అనాధలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి వారి మద్య కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించి వారితో కొద్ది సేపు మాట్లాడారు. ఈ సందర్భంగా గండ్ర దంపతులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసిఆర్ దేశానికి వన్నే తెచ్చే విధంగా అనేక సంక్షేమ పధకాలను అమలు చేసి దేశానికి తెలంగాణ రాష్ట్రంను అగ్రగామిగా నిలిపారని అన్నారు. సీఎం కేసిఆర్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పధకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, రానున్న రోజులలో బిఆర్ఎస్ దేశ వ్యాప్తంగా విస్తరించి దేశంలో మార్పు తీసుకురానున్నారని అన్నారు. సీఎం కేసిఆర్ దేశానికి సేవ చేయటానికి ముందుకు రావటం మనందరికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

*కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*



సింగరేణి యాజమాన్యం అకారణంగా డిస్మిస్ చేసిన 46 మందికి కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అద్యక్షుడు రియాజ్ ఆహ్మద్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఆరు మాసాల క్రితం అకారణంగా 46 మంది కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించినందున ఆయా కుటుంబాలు అన్ని విధాలుగా నష్టపోయి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా తిరిగి వారందరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, అదే విధంగా కేఎల్‌పి గనిలో జరిగిన ప్రమాదంకు భాద్యున్ని చేసి మైనింగ్ సర్ధార్ సాదుల ప్రకాష్‌ను డిస్మిస్ చేయటం జరిగిందని, అతనికి తిరిగి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. డిస్మిస్ చేసిన వారందరికి ఉద్యోగం ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు రత్నం కిరణ్, చంద్రగిరి శంకర్, దాసరి జనార్ధన్, అనిల్‌రెడ్డి, రాళ్లబండి బాపు, రవి, శ్రీధర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న కేటిఆర్ పర్యటన

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం**

**ఘనంగా స్వాగతం పలకాలి**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖామంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఈనెల 23న భూపాలపల్లి నియోజక వర్గంలో పర్యటించనున్నందున ఘనంగా స్వాగతం పలకాలని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి నాయకులు, కార్యకర్తలను కోరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నారని, తెలంగాణను బంగారు తెలంగాణ చేసేందుకు అహర్నిషలు శ్రమిస్తున్న కేసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారని అన్నారు. ఈనెల 23న కేటిఆర్ సింగరేణి కార్మికులకు ఇళ్ల పట్టాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయటంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనుటకు వస్తున్నందున ఘనంగా స్వాగతం పలకాలని కోరారు.



## లేబర్ కార్యాలయంను ఏర్పాటు చేయాలి

*భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో లేబర్ కార్యాలయంను ఏర్పాటు చేయాలని బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరకు వినతి పత్రంను అందజేశారు. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని కార్మికులు వారి అవసరాల కోసం ములుగు లేబర్ కార్యాలయంకు వెళ్లాల్సిన అవసరం ఏర్పడిందని, జిల్లా వ్యాప్తంగా కార్మికుల సౌలభ్యం కోసం లేబర్ కార్యాలయంను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకటేష్, నాయకులు ఎండి వలీ, తిరుపతి, లావణ్య, రజిత, గండి రాజేందర్, సరిత, సంపత్, ఆంజనేయులు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు

*భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంకు ప్రత్యేకంగా బస్ సర్వీస్‌లను నడిపించటం జరుగుతుందని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈనెల 18, 19 తేదీల్లో ఉదయం 5 గంటల నుండి బస్ సర్వీస్‌లను ప్రతి 15 నిమిషాలకు ఒక బస్ సర్వీస్‌ను నడిపిస్తామని, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన వాసుదేవరెడ్డి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*



స్వరాష్ట్ర ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర సీఎం కేసిఆర్ జన్మదినంను పురస్కరించుకొని బషీర్‌బాగ్ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం కేసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజా సేవలో మరింత రాణించాలని, కేసిఆర్ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని అమ్మవారిని వేడుకున్నట్లు చైర్మన్ వెల్లడించారు.

# జర్నలిస్టుల ఇంటి స్ధలాలు యధావిధిగా కొనసాగుతాయి

**జర్నలిస్టులకు స్పష్టమైన హామీ**

**ఇచ్చిన గండ్ర దంపతులు**

**నిరాహారదీక్షలు విరమించిన**

**జర్నలిస్టులు**



*భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

భూపాలపల్లి జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ఇంటి స్ధలాలు యధావిధిగా ఉంటాయని, ఇక నుండి వాటి విషయంలో ఎవరు జోక్యం చేసుకోరని ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి హామీ ఇచ్చారు. గత 16 రోజులుగా సర్వే నెంబర్ 141లో ఇంటి స్ధలాల విషయంలో నిరాహారదీక్షలు చేస్తున్న శిభిరంకు వద్దకు గండ్ర దంపతులు శుక్రవారం వచ్చి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు విషయంలో రోడ్డు నిర్మాణం కోసం కొంత అనిశ్చితి నెలకొందని, అయితే 2013లో తాను ప్రభుత్వ విప్‌గా కొనసాగిన సమయంలో ఇచ్చిన ఇంటి స్ధలాలు యధావిధిగా ఉంటాయని, ఈ విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణాలు చేసుకోవచ్చని వెల్లడించారు. వెంటనే దీక్షలను విరమించాలని కోరగా ఇందుకు సానుకూలంగా స్పందించిన జర్నలిస్టులు 16 రోజులుగా చేపట్టిన దీక్షలను విరమించారు. ఇంటి స్ధలాల విషయంలో స్పష్టమైన హామీ ఇచ్చిన గండ్ర దంపతులకు జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. గత 16 రోజులుగా తాము చేస్తున్న నిరాహారదీక్షలకు మద్దతు పలికిన రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, కార్మిక, స్వచ్ఛంద, కుల సంఘాలకు జర్నలిస్టులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నిరసన

*భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు శుక్రవారం నిరసన కార్యక్రమం ను నిర్వహించారు. తెలుగు, హింది భాష పండితులకు సంబందించిన కేసులు హైకోర్టులో ఉన్నందున ఉపాద్యాయులు 9, 10వ తరగతి విధ్యార్థులకు ఫిబ్రవరి 1 నుండి తెలుగు పాఠాలు చెప్పటం లేదని, దీంతో తమకు పరీక్షలు సమీపిస్తున్నందున ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్లేకార్డులు ధరించి నిరసన తెలిపారు.

## పోడుభూముల పట్టాల కోసం ఛలో హైద్రాబాద్



**మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
అనేకసంవత్సరాలుగా పోడుభూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిందని అఖిలభారత ప్రగతిశిల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20న పోడుభూముల హక్కుపత్రాల కోసం ఛలో హైద్రాబాద్ ధర్నాను తలపెట్టడం జరిగిందని, పోడు రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ నాయకులు కొత్తపల్లి రవి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, పైండ్ల యాకయ్య, ఇరుగు అనిల్, రంగయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్‌లు ఇవ్వకుండా తత్సారం చేస్తున్న ప్రభుత్వం



**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
గత కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం ఉపాద్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లు జరుపుతున్నట్లు హడావిడి చేసి ఇప్పుడు ప్రమోషన్‌లు ఇవ్వకుండా తత్సారం చేయడం ఏంటని, హింది, తెలుగు పండిట్ ఉపాద్యాయులు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం అమనగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాద్యాయులు తెలుగు, హింది పండిట్‌ల జెఎసి పిలుపుమేరకు తరగతులు బహిష్కరించి పోస్టుకార్డులతో 9,10తరగతి విద్యార్థులు నిరసన తెలిపారు.అ ˜త 15రోజులుగా విద్యార్థులకు తెలుగు,హింది పండిట్‌లు 9,10తరగతులకు బొదన నిలిపివేసే సరికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అందుకే మా సమస్యలు పరిష్కరించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోస్టుకార్డు ద్వారా తెలియజెశారు. పదవతరగతి పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో భాషా పండితులు భోదన నిలిపివేయడంతో తమకు తీరని అన్యాయం జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అంకురార్పణతో కురవి జాతర ప్రారంభం



**కురవి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని శ్రీభద్రకాళిసమేతవీరభద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామివారి పసుపుకుంకుమతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి, అమ్మవారికి పసుపుకుంకుమతో పాటు నూతన వస్త్రాలు తీసుకొని ఆలయానికి చేరుకున్నారు. ఆలయం వద్ద ఈవో సత్యనారాయణ, చైర్మన్ రామునాయక్ అర్చకులకు స్వాగతం పలికి స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ అంకురార్పణకార్యక్రమంలో స్వామివారికి అభిషేకించి నూతన వస్త్రాలతో అలంకరించడంతో కురవి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు ముమ్మర ఏర్పాట్లు
### -400మందితో పోలీస్ బందోబస్తు

**కురవి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఐదుగురు డిఎస్పిలు, 20మంది సిఐలు, 40మంది ఎస్సైలు, 335మంది కానిస్టేబుళ్లతో జాతర పరిసర ప్రాంతాలు పరిశీలించబడుతాయని ఆర్ఐ అడ్మిన్ లాల్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి,ఎస్సై,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముస్తాబైన శివాలయం

**మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
నేడు మహాశివరాత్రిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని పాతబజార్‌లో ఉన్న శివాలయం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. శుక్రవారం ఆలయ అర్చకులు సుధాకరశాస్త్రి మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకోవాలని, భక్తుల కోర్కెలు తీరుస్తారని అన్నారు.

## ఉత్తమ ఫలితాలతోనే ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు

**మహబూబాబాద్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాదిస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం మోడల్‌స్కూల్స్, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ వసతుల కల్పనసమీక్షించారు. వసతిగృహాలల్లో వసతుల కల్పనకు నిదులు ఉన్నాయని సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసరమైన పనులనే మరామత్తులు చేయాలని, బోర్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పెద్దవంగర,గంగారం కెజిబివిలను మార్చి నెలఖరులోగా ప్రారంభించుకునేందుకు సిద్దం చేయాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, విద్యాశాఖ అధికారి రామారావు, ఇంజనీరింగ్ అధికారి అరుణ్‌కుమార్, కెజిబివిబి స్కూల్, మోడల్‌స్కూల్స్ ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో వరుస దొంగతనాలు

**మరిపెడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ సమీపాన ఉన్న రజబెల్లి చికెన్‌సెంటర్, వేదశ్రీఫుట్‌వేర్, మార్కండెయ ఎలక్ట్రికల్‌షాపు, మణికంఠ మిల్క్‌సెంటర్‌లో గురువారం అర్దరాత్రి దొంగలు పడ్డారు. వేదశ్రీ ఫుట్‌వేర్‌లో 22వేల నగదు, మార్కండెయ ఎలక్ట్రికల్‌షాపులో 27వేల నగదు పోయినట్లు బాదితులు తెలిపారు. గతంలో రెండు నెలల క్రితం వరుస దొంగతనాలు జరిగాయి. అవి మరువకముందే ఒక్కరోజే నాలుగు షాపుల్లో దొంగలు పడడంతో పట్టణ ప్రజల్లో వణుకు మొదలైంది. ఎంతటి అత్యవసర పని ఉన్నా ఇళ్లకు తాళం వేసే పరిస్థితి లేదు. ఒక వేళ తాళం వేస్తే దొంగలు పడ్డట్లే అని ప్రజలు జంకుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

## డోర్నకల్‌లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు


**డోర్నకల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
డోర్నకల్ ఢాంది సెంటర్‌లో బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన కెక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీకి పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నున్న రమణ, పట్టణ అధ్యక్షుడు కత్తెరసాల విద్యాసాగర్, చైర్మన్ వాంకుడోతు వీరన్న, కేశబోయిన కోటిలింగం, బిక్షంరెడ్డి, జనార్ధన్, అశోక్, సురేందర్‌జైన్, అజిత్‌మియా, లాల్‌మియా, గొర్ల సత్తిరెడ్డి, రామనాథం, వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీనివాస్, గౌస్‌పాషా, పచ్చిపాల శ్రీనివాస్, కొత్త వీరన్న, వరలక్ష్మి, రమేష్,రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో కేసిఆర్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



కెసిఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కెక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు నిర్వహించుకున్నారు.



ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు ,వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్రాన్ని సశ్యశామలం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దెరవి, యాళ్ల మురళిధర్‌రెడ్డి, చిట్యాల జనార్ధన్, మార్నేని రఘు, మార్నేని కిరణ్, సలీం, కర్పూరపు గోపి, శివ, పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తన క్యాంపు కార్యాలయంలో నాయకులతో కలసి కెక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిసంబరాలు జరుపుకున్నారు. ఇలాంటి ప్రజా నాయకుడు నిండు నూరెళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, మంగళంపల్లి కన్న, ఎడ్ల వేణు, మర్రి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. మానుకోట మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి స్థానికులకే సీట్లు కెటాయించినందుకు కృతజ్ఞతగా ఎంబిబిఎస్‌చదివే విద్యార్థిని విద్యార్థులు కెక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పండుగలోస్తున్నాయంటే.. ఫ్లెక్సీల సందడి



**కురవి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త**
:ప్రతిసంవత్సరం అంగరంగ వైభవంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు ఫ్లెక్సీలతో సందడిగా నెలకొని ఉంది. దీంతో ఆ ప్రాంతంలో బిఆర్‌ఎస్,కాంగ్రెస్ ఇతర ప్రజా సంఘాల నాయకులు పోటాపోటీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో దర్శనానికి వచ్చే భక్తులకు ముందుగా దేవాలయం దర్శనం ఇవ్వకుండా ఫ్లెక్సీలే ఉండడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పండుగ రోజుల్లో కూడా నాయకుల రాజకీయాలేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో దేవాలయ అధికారులు ఇలాంటి విధానాలకు స్వస్తిపలికి భక్తులకు దేవాలయ సందర్శన అయ్యేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దేవాలయ ఆవరణంలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు



**కురవి, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కురవి వీరభద్రస్వామి వారి దర్శనం కోసం నేడు భక్తులు వేలాదిమంది వస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేదుకు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ ఆదేశాల మేరకు ఆర్ఐ ఎస్‌కె లాల్‌బాబా సూచనలతో దేవాలయ ఆవరణ ప్రాంతమంతా బాంబ్‌స్క్వాడ్ సిబ్బంది అడుగడుగున తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రామయ్య, మహేష్,నాగేష్, యాకయ్యలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



సకలజనులు స్వరాష్ట్ర ఏర్పాటు కోసం కృషిచేసిన సందర్భంలో మలిదశ ఉద్యమంలో భాగంగా కీలకభూమిక పోషించి రాష్ట్రాన్ని సాదించిన ముఖ్యమంత్రి కె జన్మదినాన్ని పురస్కరించవుకొని శుక్రవారం కంబాల పల్లి ప్రాథవిుక వైద్య ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లుపంపిణీ చేసి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద వీరన్న, వైద్యాదికారి సుదీర్‌నాయక్, ఉపసర్పంచ్ వేణు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.
-జిల్లాకేంద్రంలో: చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా జిల్లాకేంద్రంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి మొక్కలు నాటి కెక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అబ్దుల్,రమ్య, నితిన్, హెచ్‌ఈవో రామకృష్ణ,శ్రీహరి,విజయకుమారి, సుమలత,శారద, సృజన, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి

**మహబూబాబాద్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**
వికలాంగుల స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని మహిళ శిశు,వికలంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి నర్మద శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 2022-23ఆర్థికసంవత్సరంలో జిల్లా మొత్తం యూనిట్లు 23కెటాయించడం జరిగిందని ఈ నెల 28వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**తొర్రూరు రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**




తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం మంత్రి క్యాంపు కార్యా లయంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సీతారాములు ఆధ్వర్యంలో కేట్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి చేసినట్లు భారతదేశాన్ని కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చేసేలా ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, ఎంపిపి అజయ్య, జెడ్పిటీసీ శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ రాంచంద్రయ్య, వెంకట నారాయణగౌడ్, రామసహాయం కిషోర్‌రెడ్డి, హరిప్రసాద్, జినుగ సురేందర్‌రెడ్డి, నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, పంజా కల్పన,శ్రీనివాస్, జలీల్, శంకర్, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామపార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**-గుర్తురులో:**

రాష్ట్రముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా గుర్తురు గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేట్‌కట్‌చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్రయువజన విభాగం కార్యదర్శి విస్సంపెల్లి బాలకృ ష్ణతోపాటు గ్రామపార్టీ అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, బొర్రా శంకర్, హరిష్‌గౌడ్, పంజాల అశోక్‌గౌడ్, బత్తుల రవి, వెళ్తూరి శంకర్ పాల్గొన్నారు.

## యజమానులు నిబంధనలు పాటించాలి

**-మున్సిపల్ కమీసనర్ సింగారపు కుమార్**

**తొర్రూరు రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



నూతనంగా ఇండ్ల నిర్మాణం చేస్తున్న యజమానులు నిబందనలు పాటించాలని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ అన్నారు. శుక్రవారం ఒకటో వార్డులో రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారన్న పిర్యాదు మేరకు వార్డు ఆఫిసర్‌లు, బిల్ కలెక్టర్‌లతో కలసి వెళ్లి మెజర్మెంట్స్ తీసుకోవడం జరిగిందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఇంటి ముందుభాగం 1.5 మీటర్స్ సెట్‌బ్యాక్‌తోపాటు ఇంటి చుట్టూ 1మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్‌ను ప్రతిఒక్కరు నిషేదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భూసాని రాము, ఏరియావార్డు ఆఫిసర్ కనకరాజు, బిల్‌కలెక్టర్ వెంకట్రావు నర్సయ్య, శంకర్, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాజేడులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వాజేడు ప్రభాతవార్త:**



ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్మమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాజేడు మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వాజేడు హనుమాన్ సెంటర్‌లో బిఆర్‌ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎంపిపి శ్యామల శారద పాల్గొన్నారు. తర్వాత వాజేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లుకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొమరం మహేందర్, కోటిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు, మండల ఉపాధ్యక్షులు కొత్తగట్టు సాంబమూర్తి, యువజన విభాగం అధ్యక్షులు ముడిగ తిరుపతియాదవ్, అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య, కోశాధికారిగా పోలూరి వేణు, తల్లడి వెంకటేశ్వర్లు, చెన్నం సాంబశివావు, సోషల్ మీడియా అధ్యక్షులు జెటివి సత్యనారాయణ, రైతు నాయకులు గార మల్లికార్జున, వాజేడు ఉపసర్పంచు కొల్లూరి సతీష్, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు

**దంతాలపల్లి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సిఎం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కెక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఒలాద్రి ఉమ, ఎండివో విజయలక్ష్మి, వైద్యాధికారులు చైతన్య, స్పందన,సిహెచ్‌వో బాలాజి,సర్పంచ్ సుస్మిత,ఎంపిటిసి యాకయ్య, బిఆర్‌ఎస్‌మండల అధ్యక్షుడు దర్మారపు వేణు, సిబ్బంది రమణ, రవీందర్, సరిత, ఎఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## కమలాపురంలో దొంగల హల్‌చల్

**-వరుస దొంగతనాలతో గ్రామస్తుల బెంబేలు**

**-బిల్ట్ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వసం**

**మంగపేట ఫిబ్రవరి17, ప్రభాతవార్త**





మంగపేట మండలంలోని కమలాపురంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి ఆటో స్టాండుకు సమీపంలో నివాసం ఉంటున్న సుంకిరెడ్డి ఒబుల్‌రెడ్డి గత నాలుగు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుకు ఇంటికి తాళం వేసి వెళ్ళడంతో దీనిని గమనించిన కొందరు గురువారం అర్ధరాత్రి ఇంటి తాళాలు పగుటగొట్టి ఇంట్లో ఉన్న భీరువాలో ఉన్న బంగారం, డబ్బులు తీసుకెళ్ళారని బాదితుడు ఓబుల్‌రెడ్డి శుక్రవారం మంగపేట పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడంతో పోలీసులు సమాచారాన్ని సేకరిస్తున్నారు.

మంగపేట మండలంలోని కమలాపురంలో వరుస దొంగతనాలతో గ్రామస్తులు ఆంధోళన చెందుతున్నారు. ఓబుల్‌రెడ్డి తన స్వగ్రామం నెల్లూరుకు కూరుతుని తీసుకు రావడానికి సోమవారం రాత్రి వెళ్ళాడు అదే అదునుగా భావించిన దొంగలు బుధవారం రాత్రి ఇంటికి వేసి ఉన్న తాళాన్ని పగులగొట్టి ఇంట్లో ఉన్న భీరువాను పగుల గొట్టారు. భీరువాలో ఉన్న బంగారం, 20వేల నగదు, వెండిని ఎత్తుకెళ్ళినట్లు బాదితుడు తెలిపారు. కమలాపురంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. నిత్యం కమలాపురం బిల్ట్‌లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. అప్పుడప్పుడు గ్రామంలో సైతం దొంగలు ఇళ్ళల్లో పడి బంగారం, డబ్బులను ఎత్తుకెళ్ళుతున్నారు. వరుస దొంగతనాలపై పోలీసులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### బిల్ట్ కాలనీలో హెవీ ట్రాన్స్ ఫార్మర్‌ను పగులగొట్టారు

కమలాపురం బిల్ట్ కాలనీలో ఉన్న హెవీ ట్రాన్స్ ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ధ్వసం చేశారు. దానిలో ఉన్న కాపర్ వైరు, బ్రాస్, విలువైన పరికరాలను ఎత్తుకెళ్ళారు. ట్రాన్స్ ఫార్మర్ విలువ సుమారు 50లక్షలకు పైగా ఉంటుందని కార్మికులు తెలుపుతున్నారు. ఈవిధంగా దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా బిల్ట్ యాజమాన్యం స్పందించి ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

## కొనసాగుతున్న కంటివెలుగు

**తొర్రూరు రూరల్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**

మండలంలోని గోపాలగిరి గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ దర్మారపు శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్, ఎంపిపి చిన్నఅంజయ్య, మండల రైతుబంధు కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవెందర్‌రెడ్డి,ఎంపిటిసి కిరణ్, నాయకులు రాకేష్, యాకుబ్,అనిల్, అంజయ్య, వైద్యులు, ఎఎన్‌ఎంలు మల్లేశ్వరి,ప్రేమలత, సూజాత, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 19న ఉచిత నేత్ర వైద్యశిభిరం

**తొర్రూరు రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19న వరంగల్ జిల్లా కేంద్రానికి చెందిన శరత్ నేత్ర వైద్యశాల సహకారంతో ఉచిత నేత్రవైద్య చికిత్సశిభిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అసోసియేట్ అధ్యక్షుడు మన్నురు కోటయ్య, ఇట్టే సోమారెడ్డి, ప్రధానకార్యదర్శి ఎండి యాకుబ్, కోశాధికారి చెన్నూజు విజయ్‌కుమార్ శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. డివిజన్ కేంద్రంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఈ ఉచిత నేత్రవైద్యశిభిరాన్ని సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వారు పెర్కొన్నారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.

## మండలంలో సీఎం కేసీఆర్ జన్మధిన వేడుకలు

**మంగపేట ఫిబ్రవరి17, ప్రభాతవార్త**



మంగపేట మండలంలో సీఎం కేసీఆర్ జన్మధిన వేడుకలు అ ంబరాన్ని అంటాయి. మంగపేట మండల కేంద్రంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన మ్రధినం సందర్భంగా మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు.తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మధినాన్ని పురష్క రించకుకుని మండల కేంద్రంలో తెలంగాణా సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు, కస్తూరిబాయి మహిళా వృద్దాశ్రమంలో కేక్ కట్ చేసి అక్కడ ఉన్న వారికి అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ వచ్చే సంవత్సరం వరకు భారతదేశంలో విప్లవాత్మక మూర్పును తీసుకు వస్తారని తెలంగాణాలో పథకాలను దేశ వ్యాప్తంగా విస్తరించే ఆలోన చేస్తున్నారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో రైతు బంధు జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదిర్శ గుండేటి రాజూయాదవ్, మాజీ జెడ్పీటీసీ శిద్దంశెట్టి వైకుంఠం, జిల్లా జీవ వైవిధ్య డైరెక్టర్ కర్రి శ్యామ్‌బాబు, మండల నాయకులు ఎడ్లపెల్లి నర్సింహారావు, చిట్టిమల్ల సమ్మయ్య, పోలీన హరిబాబు, పీఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, కుంటా ఏడుకొండలు, మలిక ంఠ శంకర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అఫ్జల్, మండల యూత్ అధ్యక్షులు గుమ్మల వీరస్వామి, తోలం నర్సింహారావు, శానం నరేందర్, మోదుగు బాబు, కాటూరి సుగుణ, మంగపేట గ్రామ అధ్యక్షులు నూనె లింగయ్య, మండవ రామక్రిష్ణ, చల్లగురుగుల తిరుపతి, బుట్టో, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మహాశివ రాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు

**జైనథ్, ప్రభాతవార్త:**

మండలంలోని దీపాయిగూడ, ఆనంద్‌పూర్, కంఠంలో కోటి శివ లింగాల ఆలయం, పెండల్‌వాడలోని ఆత్మలింగ హనుమాన్ ఆలయం, కోరట, భోరజ్‌తో పాటు మం డలం లోని పెండల్‌వాడ గ్రామంలో శని వారం జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహాశివరాత్రికి శివా లయాలు ముస్తాబయ్యాయి. ఈ ఆలయాలను రంగురంగుల విద్యుత్ కాం తులతో అలంకరించారు. దీనితో పాటు పెండల్‌వాడ పక్క ఉన్న ఏడుపాయల నదిలో ఏర్పాటు చేసిన శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించనున్నారు.

# పోడుభూములపై మభ్యపెడుతున్న కెసిఆర్ సర్కార్



**గంగారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా సిఎం కెసిఆర్ మాయ మాటలు చెపుతూ మభ్యపెడుతున్నాడని బిజెపి మాజీ ఎంపి గరికపాటి మోహన్‌రావు ఆరోపించారు. బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గంగారం మండలంలోని జంగాలపల్లి గ్రామంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సభలో గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్ నాయక్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. మొన్నటి వరకు గిరిజన ప్రాంతాల్లో కుర్చీ వేసుకొని పట్టాలు పంపిణి చేస్తానని చెప్పిన కెసిఆర్ ఇప్పుడు మాట మార్చి పోడు భూములపై అసలు ఆదివాసీలకు హక్కే లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. పోడు వ్యవసాయమే తమ జీవన సంస్కృతిగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న ఆదివాసీ కుటుంబాలను మోసం చేసే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెబ్సైట్‌లు ఓపెన్ కావడం లేదన్న నెపం పెట్టి కొత్త ఆసరా పెన్షన్లను మంజూరి చేయడం లేదని, కొత్త రేషన్‌కార్డుల జారీ గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నదని, ఉచిత రేషన్ అందిస్తున్నదని అన్నారు. ఈ సభలో బిజెపి నాయకులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, తాటి కృష్ణ, రాజునాయక్, కృష్ణవేణి, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాంబాబునాయక్, జనగాం వెంకన్న, బానోతు అరుణ్, ఈక నరేష్, శివరాం, సుధాకర్, సంతోష్, హన్మంతు, బాబురావు, జంపయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

# గూడూరులో కేసీఆర్ జన్మదినం వేడుకలు



**అన్నదానాలు...పండ్లు పంపిణి**

**గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం మండలంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. బిఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో తొలుత ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణి చేసారు. అనంతరం పట్టణంలోని ఎస్సీ కాలనీలో బోడ ఎల్లయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి ప్రాంగణంలో వైద్యాధికారిణి యమున ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణి చేసి మొక్కలు నాటారు. పాటిమీదితండ గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ రాధనర్సింహనాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు పంపిణి చేసారు. ఈ వేడుకల్లో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



**వెంకటాపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండల కేంద్రంలో సిఎం కేసిఆర్ 69 వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్యలు హాజరుకాగా రమణా రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన తెలంగాణ జాతిపిత కేసిఆర్ అని అన్నారు. రాష్ట్రంలో వచ్చిన మార్పులు దేశంలో కూడా రావాలని కోరుకుని బిఆర్ఎస్ పార్టీ ని స్థాపించారని తెలిపారు. నాలుగున్నర కోట్ల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా సిఎం కేసిఆర్ పాటుపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మేడబోయిన అశోక్, మండల సుచరిత శ్రీధర్ రెడ్డి, మేకల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ కాసర్ల కుమార్, ఎంపిటసీలు పోశాల అనిత వీరమల్లు, గోపు స్వప్న వాసుదేవ రెడ్డి, పత్రి లక్ష్మీ దశరథం, మాజీ మండల అధ్యక్షులు కూరేళ్ల రామాచారి, జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము, మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, మాజీ సర్పంచ్‌లు సాద యాదగిరి, బాషబోయిన జ్ఞానేందర్, మాజీ ఎంపిటీసీ దగ్గు ప్రభాకర్ రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, మహిళా అధ్యక్షురాలు పుతిలీ తదితరులు పాల్గొన్నారు.

# గట్టమ్మ వద్ద కేసిఆర్ జన్మదిన వేడుకలు

◆తెలంగాణ తెచ్చిన ధీశాలి కేసిఆర్ ◆కేసిఆర్‌కు సమ్మక్క సారలమ్మ దీవేనలు
◆నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కేసిఆర్ ◆గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 69 వ జన్మదిన వేడుకలు గట్టమ్మ దేవాలయం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కేసిఆర్ ఎంతో క్రియాశీలకంగా ఉద్యమించారని తెలిపారు. గడిచిన ఏనిమిదేళ్లుగా తెంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారని, ఆయనకు గట్టమ్మ తల్లితో పాటు సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలు ఉంటాయని అన్నారు. నేడు భారతదేశంలో బిఆర్ఎస్ పార్టీ స్థాపించి దేశంలో ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ఆయన ముందుకు పోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జై కేసిఆర్, జై బిఆర్ఎస్ అంటూ నినాదాలు తెలుపుతూ, కేసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, సీనియర్ నాయకులు జలగం మోహన్ రావు, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి (చిన్న), ముడుతనపల్లి మోహన్, రాజా హుస్సేన్, రాం దాస్, లియాకత్ అలీ, అజారుద్దీన్, నేరెళ్ల శంకర్, నగేష్, ప్రసాద్, కాసిం, వార్డు సభ్యులు బల్గురి నవీన్ పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## వేయింగ్ మిషన్ అందజేసిన మాజీ సర్పంచ్



**గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని గాజులగట్టు శివారు సోమ్లాతండా అంగన్‌వాడీ కేంద్రానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ బోడ సుమిత్రవీరన్ననాయక్ వేయింగ్ మిషన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు అంగన్‌వాడీ టీచర్ రఫియాబేగంకు వేయింగ్ మిషన్‌ను అందజేసారు. కాగా అంగన్‌వాడీ కేంద్ర నిర్వహణను దృష్టిలో ఉంచుకొని తమకు వేయింగ్ మిషన్‌ను బహుకరించిన మాజీ సర్పంచ్ దంపతులకు రఫియాబేగం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కిష్టునాయక్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడిలో బిఆర్ఎస్ పూజలు



**గంగారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గంగారంలోని గంగమ్మగుడిలో ఆ మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలొ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇర్ప సూరయ్యతో పాటు ఆ పార్టీ నాయకులు ఈసం సమ్మయ్య, ఇస్లావత్ బాలకృష్ణ, సర్పంచ్ గొగ్గెల సుగుణలక్ష్మయ్య, ఉపసర్పంచ్ జెజాజరి నర్సయ్య, మాదారపు సతీష్, సాగర్, అశోక్, రవి, సమ్మయ్య, సాంబయ్య, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

## నేలవంచలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న నేలవంచ గిరిజన గ్రామంలో ఆ గ్రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18 నుండి జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు. ఆసక్తిగల క్రీడాకారులు రూ.500ల ఎంట్రీ ఫీజుతో తమ టీమ్ పేరు నమోదు చేసుకోవాలని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు నగదు, షీల్డ్ రూపంలో అందజేయడం జరుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వరంగల్ తూర్పులో మూడు రోజులుగా సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకల సందడి

## భారీ సెట్టింగ్‌లో భారీ కేక్ కటింగ్‌లు

## సర్వమత ప్రార్థనలు... సందడిగా పాటలు

## భారీ బాణసంచా కాంతులతో విరజిమ్మిన అజాంజహి మైదానం

## హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా వరంగల్ తూర్పులో పూర్తి పండుగ వాతావరణంలో నెలకొంది. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సీఎం కేసిఆర్ జన్మదిన సంబరాలు అంబరాన్ని తాకేలా నిర్వహించారు. ఇందులో భాగంగా కళాకారుల నృత్యాలు, భారత కూచిపూడి నాట్యాలు, సింగర్ సాయి చందర్ బృందంతో కళాకారుల దుంధామ్ ముస్లిం సోదరుల కావాలి సింగర్స్‌తో పాటల కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. గురువారం రాత్రి 12 గంటలకు చేపట్టిన వేడుకలు అందరిని మరింత ఆకర్షిస్తూ శుక్రవారం తెల్లవారుజాము దాకా పండుగలా వేడుకలు జరిగాయి. హ్యాపీ బర్త్‌డే కేసిఆర్ అంటూ బాంబుల వెలుగు జిలుగుల మధ్య, భారీ బాణసంచా మధ్యా భారీ కేక్ హ్యాపీ బర్త్‌డే కేసిఆర్ సార్ అని భారీ కేక్‌ను విచ్చేసిన అతిథులుగా కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ లారీ డ్రైవర్ కొడుకైన నన్ను ఆదరించి కార్పొరేటర్‌గా, మేయర్‌గా, శాసన సభ్యులుగా అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి కేసిఆర్, కేటీఆర్‌లకు జీవితం మొత్తం రుణపడి ఉంటానని ఈ రాష్ట్రాన్ని సాధించడం కోసం ప్రజలను ఏకం చేసి అనేక పోరాటాలు జరిపి తెలంగాణా రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలనే పణంగా పెట్టిన గొప్ప వ్యక్తి కేసిఆర్ అని, అలాగే సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాలకి సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందిస్తున్నారని, దండుగ అన్న వ్యవసాయాన్ని పండు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌ది అన్నారు. జన్మదినం తెలంగాణకు పండుగ దినం అన్నారు. దేశ ప్రజలు కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఈ జన్మదినం ఎంతో ప్రత్యేకం రాష్ట్ర ప్రయోజనాలే కాకుండా దేశ ప్రజల కోసం కేసిఆర్ సిద్ధ పడుతున్నారన్నారు. అంతేకాకుండా దేశ తలరాతను మార్చేందుకు కేసిఆర్ అడుగులు వేస్తున్న నేపథ్యంలో యువతతో పాటు, ప్రతీ నాయకుడు, కార్యకర్త కేసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పేదల పట్ల రాష్ట్ర అభివృద్ధి పట్ల వారి తపన గొప్పది. తెలంగాణను దేశంలో నెంబర్ వన్‌గా నిలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిపారని వారి ఆశీర్వాదంతో తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామన్నారు. మరో 20 ఏండ్ల దాక బీఆర్ఎస్‌దే అధికారమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలు రాష్ట్రంలోనే ఇంత ఘనంగా ఎవరు నిర్వహించలేదు అని విచ్చేసిన అతిథులు ఎమ్మెల్యే నరేందర్‌ను అభినందించారు. ఈ వేడుకలను విచ్చేసిన అతిథులకు, నిర్వాహణలో భాగస్వాములైన ప్రతీ నాయకునికి, కార్యకర్తలకు అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, డైరెక్టర్లు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సందడి చేశారు.









# మారుమ్రోగిన శివనామ స్మరణ

## రెండవరోజు హోమాలు, పూజలు





గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని గూడూరులోని సనాతన శివాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాటి కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఒకవైపు ఆలయంలోని దక్షిణదిక్కుగా ఉన్న గర్భగుడిలో ఏకశిలపై విగ్రహాల రూపంలో వెలసి ఉన్న శివపార్వతులకు, పడమర దిక్కుగా ఉన్న గర్భాలయంలో శివలింగాలను భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా మరోవైపు ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో అర్చకులు నిర్వహించిన రుద్ర, దుర్గా హోమాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండవరోజు వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మహాలింగార్చన, ఉపవేదికల ఆవాహనం, నమకచమక సహిత రుద్రహోమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అదే యాగశాలలో దుర్గాదేవి హోమాలు, యాథావిధి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినంనాడు స్వామి వారి కళ్యాణోత్సవం నేపథ్యంలో తరంత్రాల బియ్యాన్ని మహిళా భక్తులు సిద్ధం చేసారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు పలువురు ప్రత్యక్షంగా పాల్గొనగా అర్చకులు భానుప్రకాష్, శ్రీను బృందం హోమ క్రతువు నిర్వహించారు. హోమాల నిర్వహణ అనంతరం తీర్థప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

**నేడు కళ్యాణోత్సవం...**

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈనెల 18న స్థానిక శివాలయం ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపాన్ని ఇందుకొరకు సిద్ధం చేస్తున్నారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా ఉదయం యదావిధి పూజలు నిర్వహించి సాయంత్రం వివాహ సాంప్రదాయరీతిలో పార్వతీపరమేశ్వరుల ఎదుర్కోళ్ల కార్యక్రమం, అనంతరం 8 గంటలకు కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను పకడ్బందిగా నిర్వహించాలి

## విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు... 5 కోట్లతో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి



భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం అంగన్‌వాడీల నిర్వహణ, పిల్లల ఆరోగ్యం, సామ్, మ్యాం, పోషన వివరాలు, భోజనం, విద్యా బోధనలు వంటి పలు అంశాలపై ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న 644 అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి నెల తనిఖీ చేసి అక్కడ పని తీరు వివరాలను నిర్దేశించిన నమూనాలో పకడ్బందిగా నమోదు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లల ఆరోగ్య పరిస్థితి వారి ఎదుగుదల వారికి అందిస్తున్న ఆహారం, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత మొదలగు విషయాలు తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 5 కోట్లను విడుదల చేసిందని, అవసరమయితే అదనపు నిధులను సైతం విడుదల చేస్తామన్నారు. జిల్లాలో గతంలో ఖాళీగా ఉన్న 145 అంగన్‌వాడీ టీచర్ల పోస్టులను పూర్తిగా పారదర్శకంగా నియామకం చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా సంక్షేమాధికారి సామ్యూల్, సిడిపిఓలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి లైవ్ లెక్చరర్‌కు గురుకుల విద్యార్థులు ఎంపిక

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో చదువుతున్న డిఎస్ నవీన్ నాయక్ (పదోతరగతి), జి. కృష్ణ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో సూపర్ స్టూడెంట్ రాష్ట్ర స్థాయి లైవ్ లెక్చర్ సిరీస్ 2022-2032 విద్యా సంవత్సరానికి ఎంపికై టి- సాట్ ఛానల్ ద్వారా పాఠాలు చెప్పడం జరిగిందని ప్రిన్సిపల్ వెంకటేశ్వరరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిఎస్. నవీన్ నాయక్ మొక్కలలో ప్రత్యుత్పత్తి అనే అంశంపై, జి. కృష్ణ మానవుడిలో జీర్ణ వ్యవస్థ అనే అంశాలపై పాఠ్యాంశాలు చెప్పడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో వీరికి రూ. 1500 చొప్పున నగదు బహుమతి అందుకున్నారనితెలిపారు. వీరికి గైడ్‌గా పి. మమత, రాంమ్మూర్తిలు సహకరించారని తెలిపారు. విజేతలను గురుకులాల రాష్ట్ర అధనపు కార్యదర్శి సర్వేశ్వర్ రెడ్డి , డిప్యూటీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర సిబ్బంది అభినందించడం జరిగింది.

